www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 309 | Rangareddy | Editor : Yela Purushotham | 27,Tuesday,January,2026 | Pages : 4+ | Price : 3/-

## గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

**పులిమామిడి పంచాయతీ వార్డు మెంబర్ జాల ప్రవీణ్**



మహేశ్వరం, జనవరి 26, (నగరనిజం) :గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం అయితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని గాంధీ యువజన సంఘం అధ్యక్షుడు గ్రామపంచాయతీ వార్డు మెంబర్ జాల ప్రవీణ్ పేర్కొన్నారు.గ్రామంలో గాంధీ యువజన సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ తో కలిసి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాల ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి యువజన సంఘం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సత్యం,అహింస విలువలను కాపాడడంలో యువత ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్దాపూర్ గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు




మొయినాబాద్, జనవరి 26 (నగర నిజం): అమ్దాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ మద్యపాగ కృష్ణ మట్లాడుతు స్వతంత్ర భారతదేశంలో స్వయంపాలన అమలులోకి వచ్చి 77 సంవత్సరాలవుతున్న సందర్భంగా.. రాజ్యాంగం ప్రాముఖ్యతను గుర్తు చేసుకుందాం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో రాజ్యాంగం అందించిన ఆర్టికల్ 3 పోషించిన కీలక పాత్ర పోషించింది. అన్నిరకాల వివక్షలకు దూరంగా, దేశ ప్రజలందరూ సమానత్వ భావనతో జీవిస్తూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, భారత సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు .అమ్దాపూర్ గ్రామజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక జెండా ఎగరవేశారు అలగే నవోదయ సంగం ఆవరణలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు,ఉపాధ్యాయులు వార్డు సభ్యులు, గ్రామప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జగదీశ్వర్ గౌడ్, కార్యక్రమానికి నేతృత్వం వహించిన యలమంచి ఉదయ్ కిరణ్**








కుత్బుల్లాపూర్, జనవరి 26 (నగర నిజం ప్రతినిధి): రిపబ్లిక్ డే సందర్భంగా మియాపూర్‌లో దేశభక్తి, ఐక్యత, సాంస్కృతిక వైభవానికి నిదర్శనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. మియాపూర్ మెయిన్ రోడ్‌లోని హేమ దుర్గా టెంపుల్ సమీపంలో, అలాగే రాఘవేంద్ర హోటల్ వద్ద వేడుకలు జాతీయ గౌరవాన్ని ప్రతిబింబించేలా వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఢ చైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యం వహించారు. ముఖ్య అతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం జగదీశ్వర్ గౌడ్ గారు మాట్లాడుతూ,"రిపబ్లిక్ డే మన దేశ గౌరవానికి ప్రతీక. ప్రతి భారత పౌరుడు ఐక్యత, నిజాయితీ, సేవా విలువలను కాపాడుతూ రాజ్యాంగ ఆత్మను గౌరవించాలి. యువత దేశ నిర్మాణంలో ముందుండాలి" అని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో యాదగిరి గౌడ్, గిరి, గౌస్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, అశోక్ గౌడ్, విజయ్, మన్నెపల్లి నరేందర్, ప్రభాకర్, శంకర్, సుబ్బ రాయుడు, గోపినాథ్, వేణు, వీరభద్ర రావు, రాజు, నవీన్, గురువులు, వాసు, ప్రసాద్, నాని, రత్నాచారి, వంశీ, ప్రవీణ్, రాజేశ్, వినోద్, వినయ్, నాగ సాయి, రమేష్, గోపీ, వివేక్, సాయి, గోపాల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్లు, మహిళ కాంగ్రెస్ ప్రతినిధులు, యువ నాయకులు, విద్యార్థులు, జీహెచ్?ఎంసీ కార్మికులు పాల్గొని దేశభక్తి నినాదాలతో వేడుక ప్రాంగణం ప్రతిధ్వనించింది. ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ వేడుకలు గణతంత్ర ఆత్మ, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి పట్ల సమాజం యొక్క అంకితభావాన్ని ప్రతిబింబించాయి.

## "మునగపాటి అంజయ్య" జ్ఞాపకార్థకంగా స్వర్గలోక వాహనంతో పాటు మంచినీటి ట్యాంకర్ విరాళం




మహేశ్వరం, జనవరి 26, (నగరనిజం) :ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తానని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ తెలిపారు. మహేశ్వరం గ్రామ ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు ఉండొద్దని ఆశయంతో గ్రామ సర్పంచ్ మునుగపాటి నవీన్ మునగపాటి ప్రవీణ్ మునగపాటి ప్రసాద్ వారు సొంత నిధులతో తన తండ్రి "మునగపాటి అంజయ్య" జ్ఞాపకార్థకంగా స్వర్గలోక వాహనం తో పాటు మంచినీటి వాటర్ ట్యాంక్ ను విరాళంగా పంచాయతీ కార్యదర్శి సుజాత కు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం గ్రామంలో ఉన్న ప్రజలకు కచ్చితంగా ఎల్లవేళలా అండగా ఉండే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జోరల రమేష్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం కర్రొల చంద్రయ్య, ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి మాజీ వైస్ ఎంపీపీ మునగపాటి స్వప్న నవీన్, పోతర్ల అంబయ్య యాదవ్, స్వర్ణగంటి సంజీవ, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు స్వర్ణగంటి సుభాష్, బంగరుగల్ల లాజర్, నిమ్మగూడెం సుధీర్ గౌడ్ ఆదిల్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## సైరస్ పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






హయత్ నగర్, జనవరి 26 (నగర నిజం) రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం అంబర్‌పేట్‌లోని సైరస్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డా. స్నేహ, డా. సౌమ్య, వి. నరేందర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయిలక్ష్మి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సాక్షాత్తు ,తుమ్మలూరు,బొడ్రాయి సమీపంలోనే ఓ పక్క డ్రైనేజీ మరోపక్క పైప్ లైన్ లీకేజీ



మహేశ్వరం,జనవరి 26, (నగరనిజం) :ప్రజలకు ప్రమాదాలు జరిగితేనే అధికారులు స్పందిస్తారా అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది తుమ్మలూరు గ్రామ ప్రజల నుండి, గత నాలుగు నెలల నుండి డ్రైనేజీ మెయిన్ వాల్స్ కుంగి ప్రమాదకంగా మారడంతో పక్కనే మంచినీటి పైప్లైన్ పగిలిపోయి రహదారి పూర్తిగా బురదమయంగా మారి వాహనాదారులతోపాటు గ్రామస్తులకు ప్రమాదకరంగా మారింది ప్రధాన రహదారిపై "సాక్షాత్తు తుమ్మలూరు బొడ్రాయి" సమీపంలోనే అస్తవస్తంగా ఉన్న పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది ప్రత్యేక పాలనలలో ఎదుర్కొన్న ఇబ్బందులు ఇప్పటికీ కొనసాగుతునేఉన్నాయి, ఇప్పటికైనా నూతన పాలకవర్గం ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ మెయిన్ వాల్ తోపాటు మంచినీటి పైప్ లైన్ లీకేజీని అరికట్టాలని గ్రామస్తులు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.



### నూతన పాలకవర్గమైన తీరు మారడం లేదు



గత నాలుగు నెలలుగా పగిలిపోయిన డ్రైనేజీ వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఇంతకుముందు ఉన్న ప్రత్యేక అధికారులకు చెప్పిన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది ఇప్పటికైనా నూతన పాలకవర్గం ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ మెయిన్ వాళ్లను సరిచేసి పైప్లైన్ లీకేజీని అరికట్టాలి లేదంటే గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహిస్తాం

**మంచాల దర్శన్ ...తుమ్మలూరు యువ నాయకుడు.**

## లిటిల్ ఏంజిల్స్ కాన్వెంట్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు








ఎల్బీనగర్, జనవరి 26 (నగర నిజం) రంగారెడ్డి జిల్లా హయతనగర్ మండలం రాఘవేంద్రనగర్ కాలనీలోని లిటిల్ ఏంజిల్స్ కాన్వెంట్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డా. స్నేహ, డా. సౌమ్య, ప్రిన్సిపాల్ వి. నరేందర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.

# పైడిమడుగు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కోరుట్ల జనవరి 26 (నగర నిజం) జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న 8 వ వార్డ్ మెంబర్ ఆకువతిని నిరంజన్ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకోవాలని అన్నారు. ప్రైవేటు పాఠశాల వద్దు గవర్నమెంట్ పాఠశాల ముద్దు గవర్నమెంట్ స్కూలును ప్రైవేట్ స్కూల్ లాగా తీర్చిదిద్దుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిమడుగు సర్పంచ్ బడుగు భూమేష్, ఉపసర్పంచ్ సుజాత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నల్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనాధ పిల్లలతో కలిసి జెండావిష్కరణ చేసిన బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి






ఎల్బీనగర్, జనవరి 26 (నగర నిజం) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చైతన్యపురి డివిజన్ పరిధిలోని ఫణిగిరి కాలనీ ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాధ పిల్లల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉందని, అనాధ పిల్లలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పిల్లలకు మెరుగైన విద్య, సౌకర్యాలు అందేలా సమాజం సహకరించాలని పిలుపునిచ్చారు. వేడుకల అనంతరం అనాధ పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు, జ్యూస్?లను పంపిణీ చేసి, వారి ముఖాల్లో ఆనందాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అజయ్, కాలనీ సభ్యులు నరేందర్ రెడ్డి, ఫౌండేషన్ నిర్వాహకులు ఫాతిమా, ప్రదీప్, కాలనీ సభ్యులు స్వామి, కనకరాజు, శ్రీనివాస్, అంజి, లక్కీ, గణేష్, నాయకులు జలంధర్, పులి కిరణ్, నరేష్, శ్రీధర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మొయినాబాద్ మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



మొయినాబాద్, జనవరి 26 (నగర నిజం): మొయినాబాద్ మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మట్లాడుతు స్వతంత్ర భారతదేశంలో స్వయంపాలన అమలులోకి వచ్చి 77 సంవత్సరాలవుతున్న సందర్భంగా.. రాజ్యాంగం ప్రాముఖ్యతను గుర్తు చేసుకుందాం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో రాజ్యాంగం అందించిన ఆర్టికల్ 3 పోషించిన కీలక పాత్ర పోషించింది. అన్నిరకాల వివక్షలకు దూరంగా, దేశ ప్రజలందరూ సమానత్వ భావనతో జీవిస్తూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, భారత సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శం

**దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా భారత రాజ్యాంగం**

**మహోనియా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఎండీ డాక్టర్ భాస్కర్**





ఇబ్రహీంపట్నం, జనవరి 26 (నగరనిజం) : భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని మహోనియా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఎండీ డాక్టర్ భాస్కర్ అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని మన్నెగూడలోని మహోనియా హాస్పిటల్ ఆవరణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హాస్పిటల్ ఎండీ డాక్టర్ భాస్కర్ అమరవీరులను స్మరించుకుంటూ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం దేశ విదేశాలకు ఆదర్శమని అన్నారు. అమరుల త్యాగ ఫలితమే నేడు స్వాతంత్ర్య వేడుకలు అన్నారు. 1950 జనవరి 26 వ తేదీన రాజ్యాంగం అమల్లోకి వచ్చినా సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తోందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలని అన్నారు. ప్రజాస్వామిక దేశాల్లో ప్రపంచంలోనే భారతదేశం అతి పెద్ద దేశమని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలకు చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడలన్నారు. ప్రజలకు అతి తక్కువ ధరలతో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల ఎస్ఐ నోవల్, డాక్టర్ సువర్ణ, జీఎం సీతారాములు, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం, జనవరి 26 ( నగరనిజం ) : భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని సర్పంచ్ గోదెండ్ల హేమలత శ్రీహరి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచ్ హేమలత శ్రీహరి అమరవీరులను స్మరించుకుంటూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితమే నేడు స్వాతంత్ర్యం అన్నారు. 1950 జనవరి 26 వ తేదిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు పద్మ, అఖిల, అరుణ్ కుమార్, నరసింహ, బాలరాజ్, శ్రీధర్, రేణుక, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ అమరావతి, గ్రూప్ సంఘం అధ్యక్షులు శ్రీలత, కారోబర్ సత్తి రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





ఆర్కే పురం డివిజన్ జనవరి 26 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న సమరయోధులను అదేవిధంగా భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ఆవిర్భవించిన సుదినం నేడు భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభవేళ భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గాందేయ మార్గంలో ఎలాంటి హింసకు తావు లేకుండా 14 ఏళ్లు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తన పదేళ్ల పాలనలో రాష్ట్ర ఫలాలను అందరికీ సమానంగా పంచి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చిన గౌరవ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గార్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మారోజు రామాచారి, గొడుగు శ్రీనివాస్, కొండ్రు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, సిద్దగోని వెంకటేష్ గౌడ్, ముచ్చింతల జగన్, రమేష్ కురుమ, ఇస్మాయిల్, వల్లూరి రమేష్, పదిరే శంకర్, బండారి మల్లేష్, శంకర్ నాయక్, యాదగిరి, కృష్ణ చారి, శివ నాయక్, మహేందర్, కుమార్, సోములు, వనపూస వెంకటేష్, చిట్టూర్ యాదమ్మ, చిన్న యాదమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు






నాదర్గుల్ డివిజన్ జనవరి 26 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోనాదర్గుల్లోని ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పి.వి.ఆర్. కశ్యప్, వైస్ చైర్మన్ ఎం. కృష్ణ కుమార్, జాయింట్ సెక్రటరీ శ్రీ సూర్య ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు స్వీట్లు పంచి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన విధి విధానాలు అందరూ పాటించాలని కోరారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ విలువలను, దేశభక్తిపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. కామేశ్వర రావు, డైరెక్టర్ పరీక్షలు ,ఆర్డి ప్రొఫెసర్ సి.పి. వర్ధని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చైతన్యపురి డివిజన్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





చైతన్యపురి డివిజన్ జనవరి 26 (నగర నిజం)చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్ , బాబు కాంప్లెక్స్ , ఫణిగిరి , సత్యనారాయణ పురం , వికాస్ నగర్ , న్యూ దిల్సుఖ్ నగర్, చైతన్యపురి పలు కాలనీల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది . ఈ సందర్భంగా కార్పొరేటర్ రంగ నరసింహ గుప్త మాట్లాడుతూ గత 5 సవంత్సరముల పదవి కాలంలో డివిజన్ లో అన్ని కాలనీలో సీసీ రోడ్స్ , డ్రైనేజీ , వాటర్ , లైట్స్, సంక్షేమ పథకాలలో అందరిని కలుపుకొని ముందుకు పోయిన విషయంలో నాకు సహకరించి , నన్ను ఆశీర్వదించిన నా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.దేశ భద్రత , సమగ్రత , రక్షణ , సాంకేతికత , అభివృద్ధి , విద్య , వైద్యం అన్ని రంగాలలో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి మన అందరం మద్దతు పలికి సమాజంలో మన వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ముఖ్యంగా దేశం లో యువత డ్రగ్స్ , గాంజ లాంటి మత్తు పదార్థాలతో చెడు త్రోవ పట్టకుండా తల్లి తండ్రులు శ్రద్ధ పెట్టాలి అని తెలిపారు.అనంతరం నిత్యం చైతన్యపురి డివిజన్లో పని చేస్తున్న జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో బీజేపీ నాయకులు రుద్రారపు శంకర్ , వెంకన్న , ఉపేందర్, ఇట్యాల రవి , కొల్లూరు నవీన్ , కులదీపజైన్ , అంజిబాబు , ఉలిపై శివ , జంపాల రాజు , రాజేష్ , పవన్. తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎం, జనరేటర్ దొంగల ముఠా గుట్టురట్టు: ఇద్దరు అరెస్ట్, వాహనం స్వాధీనం






కూకట్పల్లి జనవరి 26,(నగర నిజం ప్రతినిధి) :నగరంలో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను బాలానగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ. 3.5 లక్షల విలువైన డీసీఎం వాహనంతో పాటు జనరేటర్ను స్వాధీనం చేసుకున్నట్లు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సీఐ నర్సింహారాజు, డిఐ సక్రమ్, ఎస్ఐ సరితా రెడ్డి తోకలిసి కేసు వివరాలను తెలియజేశారు.ఈ నెల 18న బాలానగర్ ఐడీపీఎల్ హట్స్ సమీపంలోని ప్రహ్లాద్ టింబర్ డిపో పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన డీసీఎం (AP10BD2015) చోరీకి గురైంది. వాహన యజమాని యూసఫ్ బాబా ఈ నెల 21న విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న క్రైమ్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు.

**సాంకేతిక ఆధారాలతో నిందితుల వేట:**

సీసీటీవీ ఫుటేజ్, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సుమారు 350 కిలోమీటర్లు దాదాపు 225 సీసీటీవిలు పరిశీలించి నిందితులు కర్ణాటకలోని బసవకల్యాణ్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వారి కదలికలపై నిఘా ఉంచి, నిందితుల నివాస స్థావరంపై దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా, దొంగిలించిన డీసీఎం మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా, కోరేలి గ్రామంలో దాచినట్లు నిందితులు అంగీకరించారు.పోలీసులు ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు మహమ్మద్ ఖదీర్ (35), మహమ్మద్ తాజుద్దీన్ (42)మరో ఇద్దరు నిందితులు దిగ్య, ఫాకరుద్దీన్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఏసీపీ తెలిపారు. నిందితులను రిమాండ్?కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. సమర్థవంతంగా పనిచేసి నిందితులను పట్టుకున్న క్రైమ్ బృందం ఏఎస్ఐ హనుమయ్య, పీసీలు కృష్ణ, ఇఫతేకర్, శ్రీనివాస్, జకీర్ లను ఈ సందర్భంగా ఏసీపీ అభినందించి నగదు పురస్కారాలు అందించారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి 26 నగర నిజం :గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రా జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించి, పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించి, భారత రాజ్యాంగ విలువల ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని, అలాగే బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగ ఆత్మతో పాటు ప్రజాస్వామ్య విలువలే భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టాయని ఆమె పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాలను కాపాడటం ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆమె, పోలీస్ అధికారులు క్రమశిక్షణ, అంకితభావం మరియు మానవీయ దృక్పథంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని పరిష్కరించే ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ఆమె తెలిపారు.అలాగే నేర నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు మరియు పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన వంటి అంశాల్లో పోలీసులు మరింత చురుకుగా పనిచేయాలని ఆమె సూచించారు. శాంతియుత, స్నేహ పూర్వక సమాజ నిర్మాణానికి పోలీసులు మరియు ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.వేడుకల ముగింపులో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఎస్‌బీఐ వెంకటపతి రాజు, ఆర్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు యూనివర్సిటీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వైస్ చాన్సలర్ ఆచార్య డాక్టర్ వెల్దండ నిత్యానందరావు.**

**-భారత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి.**

**-రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ కోట్ల హనుమంతరావు.**



కూకట్పల్లి,జనవరి 26,(నగర నిజం ప్రతినిధి) :బాచుపల్లి సాయినగర్ పరిధిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య డాక్టర్ వెల్దండ నిత్యానందరావు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని,విశ్వవిద్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం,సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వం, వివిధ జాతులు,మతాలు, కులాలు, పౌరహక్కులు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని సామజిక న్యాయం జరగాలని రాజ్యాంగం అంబేద్కర్ రూపొందించారన్నారు.అలాగే గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య డాక్టర్ కోట్ల హనుమంతరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యూనివర్సిటీలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని,అలాగే యూనివర్సిటీ తరపున మైసూర్ లో జరిగే జాతీయస్థాయి క్రికెట్ క్రీడా పోటీలకు తరలి వెళ్తున్న క్రికెట్ జట్టుకు సారధ్యమయిస్తున్న స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ ఆర్.గోపాల్ తో పాటు క్రీడాకారుల జట్టును అభినందించారు.ఈ క్రికెట్ జట్టుకు దాతలు డీఎస్పీ మాదనం గంగాధర్ క్రికెట్ కిట్టును అందజేశారు.2025-26 సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్ ఫర్ మెన్ జనవరి 27 నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో పార్టిసిపేట్ అయ్యే విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ శాఖల విద్యార్థుల మధ్య విశ్వవిద్యాలయం పరిధిలోనే క్రికెట్ పోటీలు నిర్వహించి,అర్హులైన ప్రతిభ కలిగిన 15 మంది విద్యార్థులను ఎంపిక చేసి టోర్నమెంట్ కు పంపడం జరుగుతుందని,మొట్టమొదటిసారిగా విశ్వవిద్యాలయం తరపున పాల్గొనబోయే క్రికెట్ జట్టుకు విద్యార్థులు,సిబ్బంది,రిజిస్ట్రార్ మరియు వైస్ ఛాన్సలర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నేపథ్యంలో గోపాల్ ని రిజిస్ట్రార్ శాలువాతో సత్కరించి,ఘనంగా సన్మానించారు. ఈ క్రికెట్ జట్టులో డి.వాస్రామ్ కెప్టెన్,పి.ప్రవీణ్ - వైస్ కెప్టెన్,హెచ్.మనోజ్ - వికెట్ కీపర్,సి.వినోద్,ఎస్.సిద్ధార్థ,ఎం.అరుణ్ - వికెట్ కీపర్,సి.జీవన్ వికెట్ కీపర్,విజయ్ కుమార్,శ్రీనివాస్,ఆర్.శ్రీకాంత్,భరత్,మహేష్,రాజు,ఉదయ్ కుమార్, జె.వినోద్ తదితరులు పాల్గొంటారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం, జనవరి 26 ( నగరనిజం ) : భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని సర్పంచ్ గోదెండ్ల హేమలత శ్రీహరి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచ్ హేమలత శ్రీహరి అమరవీరులను స్మరించుకుంటూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితమే నేడు స్వాతంత్ర్యం అన్నారు. 1950 జనవరి 26 వ తేదిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలని సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు పద్మ, అఖిల, అరుణ్ కుమార్, నరసింహ, బాలరాజ్, శ్రీధర్, రేణుక, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ అమరావతి, గ్రూప్ సంఘం అధ్యక్షులు శ్రీలత, కారోబర్ సత్తి రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో జాతీయ జెండాను ఆవిష్కరణ



హైదరాబాద్ జనవరి 26 (నగరనిజం న్యూస్ ); 77 వ రిపబ్లిక్ డే పురస్కరించుకొని బషీర్బాగ్ లోని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్ జాతీయ జండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ నారగోని, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్, నేషనల్ కోఆర్డినేటర్ సెల్వరాజ్, శ్రీనివాస్ ,జనార్ధన్ తదితేరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం ప్రాణదానంతో సమానం

**రక్తదానమునకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి**






విశాఖపట్నం జనవరి 26 (నగరనిజం న్యూస్ ) : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని విశాఖ ద్వారక నగర్ లోని ఎంఎస్ఎంఈ ఫోకస్డ్ ఎన్‌బీఎఫ్‌సీ 'సారథి ఫైనాన్స్' ఆధ్వర్యంలో రక్తదానముకు పిలుపునిచ్చారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలపై దృష్టి సారించే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ 'సారథి ఫైనాన్స్' ఆధ్వర్యంలో విశాఖపట్నంలో సామాజిక బాధ్యతతో కూడిన రక్తదాన శిబిరం నిర్వహించబడింది. సంస్థ చేపట్టిన దేశవ్యాప్త సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు చాలా మంది దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చున్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చున్నారు.దాదాపు 10 లీటర్ల రక్తాన్ని సేకరించి, స్థానిక ఆసుపత్రుల అవసరాల కోసం మరియు రక్త నిల్వల కొరతను తీర్చడానికి అందజేశారు. స్థానిక ఆరోగ్య వ్యవస్థలకు మద్దతుగా సారథి ఫైనాన్స్ దేశవ్యాప్తంగా ఆరు వేర్వేరు నగరాల్లో ఇటువంటి డ్రైవ్‌లను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, కస్టమర్లు, భాగస్వాములు మరియు స్థానిక నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సారథి ఫైనాన్స్ ప్రధానంగా ఎంఎస్?ఎంఈల జీవనోపాధిని, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, ఈ చొరవ ద్వారా ఆర్థిక సేవలకు అతీతంగా సమాజ శ్రేయస్సు పట్ల తమకున్న అంకితభావాన్ని చాటుకుంది. స్థానిక ప్రజల నుండి లభించిన స్పందన పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. తక్షణ మరియు ప్రత్యక్ష ప్రభావం చూపే ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రజలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ శిబిరం నిరూపించింది.తమ ఎంఎస్ఎంఈ నెట్‌వర్క్‌తో పాటు, ఇటువంటి సామాజిక బాధ్యతాయుతమైన పనుల ద్వారా పటిష్టమైన స్థానిక సమాజాల నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సారథి ఫైనాన్స్ లక్ష్యంగా పెట్టుకుంది.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ జనవరి 26 (నగరనిజం న్యూస్ );హైదరాబాద్‌లోని తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ , బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతం రావు , వేముల అశోక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. కాసం వెంకటేశ్వర్లు , డా. బూర నర్సయ్య గౌడ్ , బండ కార్తీక రెడ్డి , సీనియర్ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి , చింతల రామచంద్ర రెడ్డి , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ , బీజేపీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అధ్యక్షతన రూపొందించిన భారత రాజ్యాంగాన్ని ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మనమందరం తప్పకుండా స్మరించుకోవాలి.ఈ రాజ్యాంగం మనకు హక్కులు మాత్రమే కాదు, బాధ్యతలను కూడా ఇచ్చింది. ప్రభుత్వాలు ఎలా నడవాలి, ప్రజాస్వామ్యం ఎలా కొనసాగాలి అనే దిశ, దశ ఈ రాజ్యాంగమే నిర్దేశించింది.కానీ దురదృష్టవశాత్తూ, మన రాజ్యాంగాన్ని మార్చేందుకు, అవహేళన చేసేందుకు గతంలో అనేక ప్రయత్నాలు జరిగాయి.1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, 1951 వరకు దేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వం లేదు. ఆ సమయంలో ప్రధానమంత్రిగా ఉన్న జవహర్ లాల్ నెహ్రూ గారు అవసరమైతే రాజ్యాంగాన్ని కూడా పక్కన పెట్టాలి అన్నట్టుగా వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి అయిన తరువాత మొట్టమొదటిసారిగా రాజ్యాంగాన్ని అవహేళన చేసిన వ్యక్తి ఆయనే. అంతేకాదు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని కూడా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.అదే బాటలో ఇందిరాగాంధీ గారు కూడా రాజ్యాంగాన్ని కాలరాయడానికి ప్రయత్నించారు. ఎమర్జెన్సీ విధించి దేశవ్యాప్తంగా ఎంతోమంది రాజకీయ నాయకులను జైళ్లలో పెట్టించారు. ఎదురు మాట్లాడితే జైలుకు పంపే సంస్కృతిని దేశంలోకి తీసుకొచ్చారు.ఇందిరాగాంధీ తనయుడు రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రి అయిన తరువాత కూడా రాజ్యాంగాన్ని గౌరవించలేదు. షాబానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత, యూనిఫాం సివిల్ కోడ్ అవసరాన్ని న్యాయస్థానం గుర్తు చేసింది. అయినప్పటికీ, కొంతమందిని బుజ్జగించే రాజకీయాల కోసం ముస్లిం ఉమెన్ ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకువచ్చి, సుప్రీంకోర్టు తీర్పు ప్రభావాన్ని నిర్వీర్యం చేసి న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు.

# విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులు

**కలెక్టర్ ఎస్పీ చేతుల మీదగా ప్రశంస పోలీసులు**

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రజల ప్రశంసల వెల్లువ**

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి ప్రశంసలు**







వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి, 26, (నగర నిజం) :వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 29 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ వ్యవస్థలో సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందిన అధికారులను కలెక్టర్, ఎస్పీ అభినందించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.ఈ గౌరవాన్ని అందుకున్న వారిలో ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రఘురాములు, మోమిన్ పేట్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం అరవింద్ ముఖ్యంగా నిలిచారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సీనియర్ అసిస్టెంట్లు మొహమ్మద్ అయూబ్, ఎం సాయి ప్రసాద్ తమ సేవలకు గుర్తింపు పొందారు. సమాచార సాంకేతిక విభాగం నుండి ఎం కేశవులు ప్రశంసా పత్రం అందుకున్నారు.జిల్లాలోని వివిధ ప్రత్యేక విభాగాల నుండి జి కృష్ణ, ఎస్ ప్రమీల, కె మీన (డిఎస్‌బి), టి రామకృష్ణ (క్లూస్ బృందం), ఎం పార్వతీశం (పిసిఆర్), పి చంద్ర శేఖర్ (డిటిసి) ఉత్తమ పనితీరుకు గాను పురస్కారాలు అందుకున్నారు.సామాజిక సేవలో భాగంగా భరోసా కేంద్రం సపోర్ట్ వ్యక్తి జి హెప్జిబా, టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ వి రమేష్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

వివిధ పోలీస్ స్టేషన్లలో క్షేత్ర స్థాయిలో విశేష సేవలు అందించిన కానిస్టేబుళ్లు మరియు హెడ్ కానిస్టేబుళ్లలో జమీల్ (చెంగోముల్), రమేష్ వర్మ (కొడంగల్), ఎస్ గోపాల్, ఎండి జహంగీర్ పాషా (పరిగి), బలరామ్ (మోమిన్ పేట్), నర్సిములు (వికారాబాద్), నరేష్ (ధారూర్), జయవర్ధన్ (సీసీఎస్), జె సాయికృష్ణ యాదవ్ (తాండూర్), బి అశోక్ కుమార్ (కరంకోట్), ఎం శ్రీనివాస్ (యాలాల), కె నాగేంద్ర (బషీరాబాద్) జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.వీరితో పాటు డి ఏ ఆర్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ వెంకటయ్య, శేఖర్ బి జగ్గమ్మ, యు సత్యనారాయణ కూడా ఉత్తమ పనితీరు కనబర్చిన వారిలో నిలిచారు.ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపిందని అధికారులు తెలిపారు.



# జాతీయ స్ఫూర్తి,సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత ముందుకు కదలాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు



హైదరాబాద్ జనవరి 26 (నగరనిజం న్యూస్ );జాతీయ స్ఫూర్తి,సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత ముందుకు కదలాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ - తెలంగాణ జాగృతి కార్యాలయం జాతీయ జెండా ఎగురవేసారు. అనంతరం కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తిలిపారు.జాతీయ స్ఫూర్తితో,సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ముందుకు కదలాలని,బీసీ కులగణనపై బీజేపీ కొత్త మోసానికి తెర లేపిందిబీసీల కోసం యుద్ధ భేరి మోగించబోతున్నాము కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణనపై తప్పుడు లెక్కలు చెప్పిందికేంద్ర ప్రభుత్వం చేసే కులగణనపై మనం నమ్మకం పెట్టుకున్నాంకేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కులగణన డాక్యుమెంట్ లో బీసీ అనే కాలమ్ ఎక్కడ లేదుకేంద్ర ప్రభుత్వం బీసీలను అవమానపరిచిందిబీసీ ఉప కులాలను లెక్కించాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తోందన్నారు.బీసీ మేధావులతో మాట్లాడుతున్నాజనవరి 29 వ తేదీన బీసీలు,బీసీ ఉప కులాలు,సంచార జాతులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశాముప్రతి కులం,ఉప కులం ఎంత శాతం ఉంది అనే దానిపై డాక్యుమెంట్ తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ జాగృతి తరపున ఇస్తామన్నారు.2011 లో నాడు కాంగ్రెస్ బీసీలను మోసం చేసినట్లు ఇప్పుడు 2026లో బీజేపీ బీసీలను మోసం చేస్తుందని,కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను తిప్పికొట్టి తెలంగాణ జాగృతి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలన్నారు.

# కోడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ ఉత్తమ సేవ పురస్కారం



వికారాబాద్ జనవరి 26 (నగరనిజం న్యూస్ ); 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కోడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ గా ఆమె అందించిన సేవలకు గాను ప్రభుత్వ లిల్లీ మేరీకి ఈ పురస్కారాన్ని అందజేసింది.

# ఐపిఎంలో ఘనగా రిపబ్లిక్ డే వేడుకలు.. జెండాను ఎగురవేసిన డైరెక్టర్ డాక్టర్ శివ లీల



హైదరాబాద్ జనవరి 26 (నగరనిజం న్యూస్ ); ఐపిఎం లో 77 వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనగా జరిగాయి. ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ శివ లీల జెండాను ఎగురవేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సమానత్వ భావనతో జీవిస్తూ, రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, భారత సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమం లో పరిపాలన అధికారి అనిల్ కుమార్, తెలంగాణ ప్రాంతీయ సిబ్బంది సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రైస్ చాట్ అధ్యక్షుడు షేక్ మెహబూబ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఔర్ నవీన్ కుమార్, సయ్యద్ అక్రమ్. అష్వాక్ హుస్సేన్ యాకూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ (యం -యల్) ప్రతిఘటన పార్టీ నుండి షాపురం గోపి అలియాస్ మధు బహిష్కరణ



హైదరాబాద్ జనవరి 26 (నగరనిజం న్యూస్ ); సిపిఐ (యం -యల్) ప్రతిఘటన పార్టీ నుండి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి షాపురం గోపి అలియాస్ మధు ని బహిష్కరించినట్లు సిపిఐ యం -యల్ ప్రతిఘటన పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన రాజకీయ, సిద్ధాంతాల పైన ఆధారపడి పనిచేస్తుంది. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రచించిన డాక్యుమెంట్లకు అనుగుణంగా ఆచరణలో పెట్టి పార్టీని అభివృద్ధి చేయడం జరుగుతుంది.పార్టీ నిర్మాణానికి, పార్టీ పద్ధతులకు, పార్టీ క్రమశిక్షణ నైతిక విలువలకు కట్టుబడని వారిని ఉపేక్షించేది లేదు. తాగుబోతులకు, వ్యభిచారులకు పార్టీలో చోటు లేదు. విప్లవ పార్టీని తాగుబోతుల సంఘం గా మార్చడానికి షాపురం గోపి అలియాస్ మధు తీవ్రంగా ప్రయత్నం చేశాడు. నైతిక విలువలు లేని వారు ఎంతో కాలం పార్టీలో పని చేయలేరు. సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ టి. మధుసూదన్ రాజ్ బ్రతికున్న కాలంలో నిజామాబాద్ జిల్లాలో పార్టీని విస్తరింప చేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి కానీ సరైన శక్తులు ఆ జిల్లాలో దొరకలేదు, కామ్రేడ్ వినోద్ అన్న నాయకత్వంలో 2000 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లాలో పార్టీని రద్దు చేయడం జరిగింది. దీనికి ప్రధాన కారణం అరాచకత్వం. అప్పటినుండి ఇప్పటిదాకా ఆ నిజామాబాద్ జిల్లాలో మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటన ఉనికి లేదు గత రెండు సంవత్సరాల క్రితం షాపురం గోపి అలియాస్ మధు, బోనుగుల లలిత మరియు ఎస్.కె సైదులు మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటనలో చేరారు. వీరు పార్టీ నిర్మాణానికి కట్టుబడి పని చేయడం లేదు. వీరు అరాచక వాదులు, వీరికి నైతిక విలువలు లేవు. మొత్తం మందుకు బానిసలు. కేవలం వీరు ప్రతిఘటన పార్టీ పేరు చెప్పుకొని వసూళ్లకు పాల్పడుతున్నారు. వీరిని ఎన్నోసార్లు మందలించడం జరిగింది. షాపురం గోపి అలియాస్ మధుకు కనీస రాజకీయ అవగాహన, రాజకీయ పరిజ్ఞానం లేదు. ఇతన్ని ఎన్నోసార్లు తన విధానాన్ని మార్చుకోమని చెప్పడం జరిగింది. వాస్తవంగా నిజామాబాద్ జిల్లాలో పార్టీ జిల్లా కమిటీ లేదు. పార్టీని మభ్యపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నాడు. మధు ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు గాని పార్టీ కమిటీలు గాని లేవు కేవలం పత్రికా ప్రకటనలకు పరిమితమయ్యాడు. "మార్క్సిజం"స్వచ్ఛతను కాపాడుకుంటుంది అది చెడును విసర్జిస్తుంది" కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి లైను ను భ్రష్టు పట్టించడానికి ఇటువంటి భిన్నమైన, పార్టీకి వ్యతిరేకమైన ప్రకటనలు వస్తూ ఉంటాయి. ఇది మా పార్టీకి కొత్త కాదు. రాజ్యానికి అనుకూలమైన ప్రకటనలను లంపెంగ్ సెక్షన్ కు నాయకత్వం వహిస్తున్న షాపూరం గోపి అలియాస్ మధు ఇవ్వడాన్ని మా పార్టీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇటువంటివారిని ప్రజలు, విప్లవకారులు, సానుభూతిపరులు, ప్రజాస్వామికవాదులు నమ్మరాదని మా పార్టీ సిపిఐ యం -యల్ ప్రతిఘటన పార్టీ విజ్ఞప్తి చేసింది. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన ప్రతిఘటన ఉద్యమం అనేక ఆటుపోట్లకు గురి అవుతుంది ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్మూలించడానికి అనేక కుట్రల జరుగుతున్నాయి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవ ఉద్యమాన్ని నాశనం చేయడానికి అనేక పద్ధతులను వినియోగిస్తున్నాయి, ప్రభుత్వాలు బయట నుండి తీవ్ర నిర్బంధకాండ, నల్ల చట్టాలను ఉపయోగించి తమ ఇనుప పాదాలతో అణిచివేయాలని కుట్ర పన్ని విప్లవ ఉద్యమాన్ని పూర్తిగా లేకుండా చేయాలని ప్రయత్నంలో ఉన్నాయి. పార్టీలో అంతర్గతంగా తమ ఏజెంట్లను చూపించి విచ్ఛిన్నం చేయాలని కుటిల ఎత్తుగడలను ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయి. ప్రధానంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమాన్ని నాశనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను, పారా మిలిటరీ బలగాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి విప్లవ ఉద్యమం నుండి దూరం చేయడానికి అనేక ప్రయత్నాలు చేశాయి. సిపిఐ యం -యల్ పార్టీ నాయకులైన కామ్రేడ్ సామాంత రెడ్డి, కామ్రేడ్ పూలక్క, కామ్రేడ్ మధుసూదన్ రాజ్, కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి, బూటకపు ఎన్కౌంటర్లో హత్య చేయబడ్డారని పేర్కొంది.

# చరిత్ర సృష్టించింది స్టార్ మా "పొదరిల్లు పెళ్లి రిసెప్షన్"

### హైదరాబాద్‌లో అదిరిపోయిన ప్రజాదరణ





హైదరాబాద్, జనవరి 26 (నగరనిజం న్యూస్ );హైదరాబాద్‌లో ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా ఒక అద్భుతమైన టెలివిజన్ వేడుకను స్టార్ మా నిర్వహించింది. స్టార్ మా బ్లాక్‌బస్టర్ సీరియల్ "పొదరిల్లు" పెళ్లి రిసెప్షన్ ఈవెంట్ ఒక గొప్ప ప్రజా పండుగగా మారి, భారీ సంఖ్యలో అభిమానులను ఆకర్షించింది. వేలాది మంది అభిమానులు తమ అభిమాన టీవీ నటులను ఒకే వేదికపై చూడటానికి తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపారు.నటీనటులు వేదికపై అడుగుపెట్టిన క్షణం నుంచే ప్రాంగణమంతా హర్షధ్వానాలు, చప్పట్లు, కేకలతో మారుమోగింది. ప్రతిరోజూ తెరపై తమ హృదయాలను గెలుచుకుంటున్న పాత్రలను ప్రత్యక్షంగా చూసి, వారు కలిసి వేడుకలు జరుపుకోవడం, ప్రేక్షకులతో మమేకమవడం చూసి ప్రేక్షకులు అమితానందానికి లోనయ్యారు.వవ సందర్భంగా స్టార్ హీరో నిరూపమ్ (డాక్టర్ బాబు) మాట్లాడుతూ"టెలివిజన్‌ను కేవలం స్క్రీన్‌కే పరిమితం చేయకుండా, నేరుగా ప్రజల హృదయాల్లోకి తీసుకెళ్లడంలో స్టార్ మా మరోసారి తాము తెలుగు నంబర్ వన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్ అని నిరూపించింది. ఇంత భారీ ప్రజాదరణ, స్పందన లభించడం ఈ ఈవెంట్‌ను టీవీ ఈవెంట్ల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిపింది. ప్రేక్షకుల భాగస్వామ్యం, భారీ స్థాయి వినోద కార్యక్రమాలకు ఇది ఒక కొత్త ప్రమాణాన్ని ఏర్పరిచింది."స్టార్ మా యాంకర్ ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ"స్టార్ మా టెలివిజన్ శక్తిని, ప్రేక్షకులకు తమ అభిమాన కళాకారులతో ఉన్న భావోద్వేగ అనుబంధాన్ని ఈ ఈవెంట్ చాటిచెప్పింది. కుటుంబాలు, మహిళలు, యువత, పిల్లలు భారీ సంఖ్యలో హాజరై ఈ సాయంత్రాన్ని నిజమైన వినోద, ఐక్యత పండుగగా మార్చారు."నటి ఆమని మాట్లాడుతూ"వాతావరణం పూర్తిగా విద్యుత్‌భరితంగా మారింది. అభిమానులు తమ అభిమాన నటుల పేర్లు ఆగకుండా నినాదాలు చేస్తూ కనిపించారు. చాలామంది తమ ఫోన్లలో ప్రతి క్షణాన్ని చిత్రీకరిస్తూ, దీనిని 'జీవితంలో ఒక్కసారే దొరికే అనుభవం'గా అభివర్ణించారు."బుల్లి తెర మెగా స్టార్ ప్రభాకర్ మాట్లాడుతూ"అద్భుతమైన ప్రదర్శనలు, భావోద్వేగ క్షణాలు, సరదా పరస్పర చర్యలు, అభిమానులతో ప్రత్యేక అనుసంధానం ఈ ఈవెంట్‌లో కనిపించాయి. ఇది తెలుగు టెలివిజన్ చరిత్రలో ఒక బెంచ్‌మార్క్ ఈవెంట్‌గా నిలిచింది .స్టార్ మా "పొదరిళు ల్" గ్రాండ్ రిసెప్షన్‌లో ఎక్స్‌ప్రెస్ హరి, గుండె నిండా గుడిగంటలు బాలు, చక్రి, మహాలక్ష్మి తదితర స్టార్ మా నటీనటులు పాల్గొని ఈ వేడుకను మరింత ఘనంగా మార్చారు.







# జామ్.. జామ్ ట్రాఫిక్ జామ్..అప్పుడే కిక్కిరిసిపోతున్నా మేడారం దారులు



వరంగల్ జనవరి 26 (నగరనిజం న్యూస్ );మేడారం దారులు అప్పుడే కిక్కిరిసిపోతున్నాయి. భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సర్కార్ పేర్కొన్నదంతా ఉత్తదేనని ట్రాఫిక్ ఆచరణ చూస్తే తెలుస్తుందనే భక్తులు ఉదహరిస్తున్నారు. జాతర ఇంకా ప్రారంభమే కాలేదు. ఆర్టీసీ నడిపే 4వేల బస్సులు, అంతకు పదింతలు ప్రైవేట్ వాహనాలు మేడారం బాట పట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. వరంగల్‌ములుగు రోడ్ నుంచి ములుగు దాకా, ములుగు నుంచి తాడ్వాయి వయా పస్రా దాకా ఇప్పుడే ట్రాఫిక్ జామ్ అవుతున్నది. మరోవైపు సంక్రాంతి సంబురాలకు టోల్ ఎత్తేసిన రేవంత్ సర్కార్ మేడారం జాతరకు వెళ్లే భక్తులకూ ఎత్తివేయాలనే డిమాండ్ వ్యక్తం అవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా టోల్‌ప్లాజాల విషయం ఏమోకానీ కనీసం ములుగు జిల్లా జవహర్‌నగర్‌ని టోల్‌ప్లాజాలో జాతర వరకు టోల్ ఎత్తివేయాలని భక్తులు కోరుతున్నారు. టోల్‌ప్లాజా వద్ద వాహనాలు నిలిచిపోవటం ట్రాఫిక్ జామ్‌కు కారణం అవుతున్నది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







హయత్ నగర్, జనవరి 26 (నగర నిజం) భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఎన్సిసి క్యాడెట్ల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ, డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్ ఏర్పడి, అనేక కమిటీలతో రాజ్యాంగ రూపకల్పన జరిగిందని తెలిపారు. ముసాయిదా కమిటీ చైర్మన్‌గా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని, భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా భావితరాలకు ఉపయోగపడే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అందుకే భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా విశిష్టత సాధించిందన్నారు.సీనియర్ అధ్యాపకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, ఔన్నత్యాన్ని వివరించగా, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వి. నాగరాజు రాజ్యాంగం వల్లనే ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, మౌలిక హక్కులు లభించాయని తెలిపారు. అనంతరం కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్ భారత పార్లమెంట్ పబ్లికేషన్ డివిజన్ నుండి తెప్పించిన ఒరిజినల్ భారత రాజ్యాంగ ప్రతిని ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, 77వ రిపబ్లిక్ డే సందర్భంగా ఈ రేప్లిక అఫ్ కానిస్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ను కళాశాలకు అందజేశానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ-ప్రైవేటు కళాశాలలలో ఇదే మొదటి రాజ్యాంగ ప్రతిగా నిలవనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. తదనంతరం వివిధ క్యాంపులకు హాజరైన ఎన్సిసి క్యాడెట్లకు, క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు మెడల్స్, వినాయక నిమజ్జనం సమయంలో సేవలందించిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లు, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు వి. శ్రీనివాస్ రెడ్డి, ఇందిరా, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. డి. మధు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహ, ఎన్సిసి ఆఫీసర్ డా. ధనరాజ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఇ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి, సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ డా. అపర్ణ చతుర్వేది, ఫిజికల్ డైరెక్టర్ డా. కె. అనిత, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఏవో జయలక్ష్మి, సిబ్బంది, విద్యార్థినీ--విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గీతా స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






మెదక్ బ్యూరో: నగర నిజం: తూప్రాన్ గీతా స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను పాఠశాల కరస్పాండెంట్ పిన్నక రామాంజనేయులు తెలియజేస్తూ...రాజ్యాంగం అవతరించిన ఈ సందర్భం చారిత్రకం...ప్రతి పౌరుడు దేశం పట్ల బాధ్యతతో నడుచుకోవాలన్నారు.విద్యార్థులు చదువుకుని దేశ నిర్మాణానికి అంకితం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ పి .ఉష,డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, భరత్, మౌనిక, ప్రిన్సిపాల్ రజనీష్ గౌతమ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వివేకవర్ధిని పాఠశాల ఎన్ సి సి విద్యార్థులు మిలటరీ తరహా విన్యాసాలు



**రాయికల్ జనవరి 26 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో ని వివేకవర్ధిని పాఠశాల ఎన్ సీసీ విద్యార్థులు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ర్యాలీలో భాగంగా భారతీయ సైనిక విభాగంలోని విన్యాసాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి.**

# వెంకటాయపల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





జనవరి 26,(నగరనిజం ప్రతినిధి) :మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది.గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ సక్కరి రామాంజనేయులు,పంచాయతీ సెక్రటరీ శివ,ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి,అంగన్వాడి కేంద్రం ముందు సూర్యకళ,మహిళా సమాఖ్య భవనం ముందు వెంకటమ్మ జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.రాజ్యాంగం ద్వారా భారత దేశ ప్రజలకు స్వేచ్ఛ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ రాజ్యాంగాన్ని రచించడం జరిగింది.కావున ప్రతి ఒక్కరు రాజ్యాంగం గురించి తెలుసుకోలన్నారు.అనంతరం గ్రామాన్ని శుభ్రపరుస్తున్న పారిశుద్ధ కార్మికులను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.



**మెదక్ బ్యూరో: నగర నిజం: మనోహరాబాద్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంటగౌడ్, గ్రామ సెక్రెటరీ, పాలకవర్గం సభ్యులు**

# ఉత్తమ పైలట్లుగా కందుకూరు 108 సిబ్బంది

**కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు**





మహేశ్వరం,జనవరి 26,(నగరనిజం)కందుకూరు 108 అంబులెన్స్ సిబ్బందికి జిల్లా స్థాయి గుర్తింపు పొందారు.కందుకూరు ప్రాంతానికి చెందిన 108 అంబులెన్స్ సిబ్బంది "పున్న యాదయ్య, ఎండి షఫీ" తమ విధుల్లో చూపిన అంకితభావం, నిబద్ధతకు గాను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా లి"ఉత్తమ పైలట్లు (డ్రైవర్లు)"లిగా బెస్ట్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.అత్యవసర పరిస్థితుల్లో వేగవంతంగా, సురక్షితంగా రోగులను ఆసుపత్రులకు తరలిస్తూ అనేక ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్రపోషించినందుకు గాను ఈ గౌరవాన్ని కలెక్టర్ నారాయణరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, 108 అంబులెన్స్ సేవలు ప్రజల ఆరోగ్య రక్షణలో అత్యంత కీలకమని, ప్రత్యేకంగా డ్రైవర్ల సమయపాలన, బాధ్యతాయుత డ్రైవింగ్ వల్ల అనేక కుటుంబాలకు కొత్త జీవితం లభిస్తోందని ప్రశంసించారు.ప్రశంసా పత్రాలు అందుకున్న కందుకూరు 108 అంబులెన్స్ పైలట్లు మాట్లాడుతూ, ఈ గుర్తింపు తమ సేవలకు మరింత ప్రోత్సాహాన్ని అందించిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సేవలో నిబద్ధతతో కొనసాగుతామని వారు తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్**

**వివిధ ప్రభుత్వ పథకాల. శకటాలు ప్రదర్శన**

**వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి**



మెదక్ ,జనవరి 26(నగరనిజం) : భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 77 రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి కలెక్టరేట్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మెదక్ నియోజక వర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డి. వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పాలనాధికారి కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం గణతంత్ర దేశముగా ఏర్పడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా విచ్చేసిన స్వాతంత్ర సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా పౌరులకు, అధికారులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు నా నమస్కారాలు మరియు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. తెలిపారు.ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్దించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని డాఎం బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన, గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26-01-1950 రోజున మనకు అందించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహనీయులను గుర్తుచేసుకొనుట మన భాధ్యత. అని గుర్తు చేశారు.తెలంగాణా రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైనారు, వారి త్యాగాలను ఈ రాష్ట్రము ఎప్పటికి మరువదు. సాధించిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని గౌరవ ప్రజా ప్రతినిధుల, అధికారుల, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాల అమలులో మెదక్ జిల్లా ఎప్పుడు ముందడుగులోనే ఉంటుందని తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నాను.అని అన్నారు .ఈ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా ప్రగతిని, సంక్షేమ పథకాలను మీతో పంచుకోవడానికి సంతోషిస్తున్నాను.అని తెలిపారు.మహాలక్ష్మి మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 62 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 126 కోట్ల 57 లక్షల రూపాయల లబ్ది చేకూరింది.అని అన్నారు.గృహజ్యోతిగృహజ్యోతి కార్యక్రమం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకుంటున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 28 వేల 811 మంది వినియోగదారులకు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 84 కోట్ల 58 లక్షల సబ్సిడి అందచేసింది. అన్నారు.రైతు భరోసారైతు భరోసా పథకం కింద ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున, వానాకాలం 2025-26 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 మంది రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు జమ కావడం జరిగింది. ఈ పథకం ద్వారా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు సంవత్సరానికి ప్రతి ఎకరాకు 12000/- రూపాయల చొప్పున, అంటే ప్రతి సీజన్ కు 6000/- రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. అని తెలిపారు.రైతు రుణమాఫీదేశంలో ఎన్నడు జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2 లక్షల రూపాయలు వరకు ఏకకాలంలో ఋణ మాఫీ చేయడంతో రాష్ట్రం లోని రైతాంగం నేడు పండగ జరుపుకుంటుంది. మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది అని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీరాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలుచేయడంతో పాటు, ఈ పథకం ద్వారా పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 31 వేల 041 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 85 కోట్ల 18 లక్షల 47 వేల రూపాయల ప్రభుత్వ ఖర్చుతో నెట్వర్క్ ఆస్పత్రులలో శస్త్ర చికిత్సలు చేయించబడినవి.అని వివరించారు.500 రూపాయలకే వంట గ్యాస్ఈ పథకం లో భాగంగా ఇప్పటి వరకు 1,26,961 మంది లబ్దిదారులకు 4,68,195 గ్యాస్ సిలిండర్లు రూ.500/- లకే సప్లై చేయడం జరిగింది మరియు దీనికి గాను ఇప్పటి వరకు 13.18 కోట్ల రూపాయలు సబ్సిసిడి క్రింద ప్రభుత్వం ఖర్చుచేసినది. తెలిపారు.ధాన్యం కొనుగోలు మరియు సన్నాలకు రూ.500 బోనస్2 2025-26 1,04,371 3,77,914.880 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 902.84 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగింది. సన్న ధాన్యం 1,43,212.240 మెట్రిక్ టన్నులు 37,416 మంది రైతుల నుండి సేకరించటం జరిగింది. మరియు క్వింటాలుకు రూ. 500/-ప్రకారం బోనస్ కింద 32,193 రైతుల ఖాతాలలో 61.53 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమచేయటం జరిగింది. అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంఈ పథకము కింద ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల సబ్సిడి పై రూ.460.45 కోట్లతో మొదటి విడతలో (9209) ఇండ్లు మంజూరి చేయడం అయినది, ఇప్పటికే (6377) ఇండ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి, అందులో భాగంగా నిర్మాణ ప్రగతిని బట్టి (4796) మంది లబ్ది దారులకు వారి ఖాతాలలో రూ.101.29 కోట్లు జమ చేయడం జరిగినది. చెప్పారు.ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖఈ ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగుకు ఇప్పటి వరకు 371 మంది రైతులచే 1629 ఎకరాల విస్తీర్ణములో 457 లక్షల రూపాయల సబ్సిడీతో ఆయిల్ పామ్ తోటల సాగు చేపట్టడం జరిగినది. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా 476 మంది రైతులకు 1156 ఎకరాల విస్తీర్ణములో బిందు మరియు తుంపర సేద్య పరికరాలకు 381.64 లక్షల సబ్సిడీ అందించడం జరిగింది.వివరించారు.విద్యమెదక్ జిల్లా లోని రామాయంపేట్ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిషియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు 200 కోట్ల రూపాయలతో ప్రారంభించడం జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నాను.అని వెల్లడించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థజిల్లాలో చేయూత పింఛండ్ల పథకం ద్వారా 1 లక్ష 09 వేల 572 లబ్దిదారులకు 24 కోట్ల 52 లక్షల రూపాయలు పించనులు పంపిణి చేయడం జరిగింది.అని అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజి ద్వారా 5 వేల 683 సంఘాలకు రూ. 564 కోట్ల 40 లక్షల ఋణాలు అందించడం జరిగింది. 2025-26 సంవత్సరములో 2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి వడ్డీ లేని ఋణాలు (ఖా=) క్రింద 10,574 సంఘాలకు గాను రూ.21.68 కోట్ల వడ్డీ డబ్బులు మంజూరు చేయడం జరిగినది.అని తెలిపారు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మెదక్ జిల్లలో 1 లక్ష 94 వేల 322 మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ చేయడం జరిగినది.అని తెలిపారు.మెప్మాఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 450 స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 57 కోట్ల 73 లక్షల రూపాయల రుణాన్ని మంజూరి చేయడం జరిగింది. 2023-24 మరియు 2024-25 సంవత్సరమునకు వడ్డీలేని రుణాల పంపకం ద్వారా 854 మహిళా సంఘాలకు 3 కోట్ల 9 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మంజూరి చేయడంజరిగింది.స్త్రీ నిధి పథకం ద్వారా ఇప్పటి వరకు 473 స్వయం సహాయక సంఘ సభ్యులకు 13 కోట్ల 48 లక్షల రూపాయలు ఋణాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా మహిళా శక్తి" లో భాగంగా 2025-26 సంవత్సరములో నుండి ఇప్పటి వరకు 152 వ్యక్తిగత యూనిట్ల లక్ష్యం కు 5కోట్ల 38 లక్షల 70 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలో 03 క్యాంటీన్ లు మహిళా సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. రామాయంపేట్, నర్సాపూర్ మరియు తూప్రాన్ మునిసిపాలిటీలలో 18,480 ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణి చేయడం అలాగే అటవీ శాఖ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా 37 లక్షల 10 వేల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటివరకు 38 లక్షల 33 వేల మొక్కలు నాటడం జరిగింది.మత్స్య శాఖ2025-26 సంవత్సరానికి గాను 100% రాయితీ ఉచిత చేప పిల్లల పంపకం లో బాగముగా (913) చెరువులలో 345.54 లక్షల చేప పిల్లలు రూ.358.168 లక్షల ఖర్చుతో విడుదల చేయడం జరిగినది. దీని వలన 15761 మంది మత్స్య కారులు ప్రత్యక్షముగా జీవనోపాదిని పొందుచున్నారు.సాగు నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖమధ్య తరహా ప్రాజెక్ట్ :-ఘనపూర్ ఆనకట్ట మధ్య తరహా ప్రాజెక్ట్, కొల్చారం మం. చిన్న ఘనాపూర్ దాని ఆనకట్ట ఎత్తు పెంచుటకై మరియు పునరుద్ధరణకై ప్రభుత్వము రూ.4364.00 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు 57.28% పూర్తి అయినవి. ఎత్తు పెంచుట పనులు పురోగతిలో ఉన్నది. వీటీ ద్వార 21625 ఎకరాల నుండి 26625 ఎకరాల వరకు సాగులోకి వస్తాయి.వనదుర్గా ప్రాజెక్ట్ (ఘన్పూర్ ఆనికట్) కెనాల్ సిస్టమ్, చిన్నఘన్పూర్ (గ్రామం), కుల్చారం (మం) మెదక్ (జిల్లా)లో కాలువ బ్యాలెన్సునుల ఆధునికీకరణకై ప్రభుత్వము రూ.5032.50 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. 56% శాతం పనులు పూర్తియైనవి.విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటీలు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాదించడం జరిగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను.శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అనిముగించారు.



# శానిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్‌లో రిపబ్లిక్ డే సంబరాలు





ఎల్బీనగర్, జనవరి 26 (నగర నిజం) మల్కాజిగిరి గౌతమ్ నగర్‌లో శానిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "కమిటీ ప్రెసిడెంట్ అనిత చావలి" జాతీయ జెండాను ఆవిష్కరించి దేశానికి ఘన నివాళులు అర్పించారు. విదేశాల్లో నివసిస్తూ కూడా భారతదేశంలో సామాజిక సేవలు చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న "అనిత చావలి" కృషిని గుర్తించి ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె సేవాభావాన్ని పలువురు అభినందించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర ఎంతో కీలకమని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో అనిత చావలి, నరేష్ కుమార్, దుర్గాప్రసాద్, నూర్, శ్యాం, భరద్వాజ, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బౌదిక్ స్పెషల్ స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





ఎల్బీనగర్, జనవరి 26 (నగర నిజం) బౌదిక్ స్పెషల్ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి భావాలను విద్యార్థుల్లో నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లవకుశ తీర్థ క్షేత్ర అయోధ్య ప్రెసిడెంట్ ససి చంద్రశేఖర్, బిజెపి సీనియర్ నాయకురాలు డా. నంబూరి విజయశ్రీ , ఇండియా టుడే మాజీ ఎడిటర్ సూర్యప్రకాష్ రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన విద్యార్థులందరికీ స్వీట్స్ పంపిణీ చేసి ఆనందాన్ని పంచారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యత భావాలను మరింత బలపరిచాయని నిర్వాహకులు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు 127 మందికి పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**వివిధ మండలాలకు చెందిన వారికి రూ.35లక్షల మేరకు లబ్ధి**





ఖమ్మం: (నగరనిజం బ్యూరో) జనవరి 26,ఖమ్మం ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకునేందుకు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం 127 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను మంజూరు చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రఘురాంరెడ్డి వీటిని పంపిణీ చేశారు. తద్వారా వివిధ మండలాలకు చెందిన వారికి మొత్తం రూ. 35 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జాప్యానికి తావు లేకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే వేలాది మంది లబ్ధి పొందారని, అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం:(నగర నిజం బ్యూరో)జనవరి 26 : భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి మేధోకృషితోనే మనరాజ్యాంగంరూపుదిద్దుకుందని కొనియాడారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కందుకూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ కె సీతారామ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పరమేష్ ,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

**మహేశ్వరం జనవరి 26 (నగరనిజం)**

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జండా ఎగరవేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





ఖమ్మం: (నగర నిజం బ్యూరో) జనవరి 26, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద తండా లో గల మెఫి మానసిక వికలాంగుల కేంద్రం లో గణతంత్ర వేడుకకు ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండా ను ఎగరవేసి మెఫి మానసిక వికలాంగుల కేంద్రం లో ఆశ్రయం పొందుతున్న వారికి తుండ్లు, స్వీట్లు మరియు పండ్లు పంపిణీ చేసి అందరికి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు మెఫి మానసిక వికలాంగుల కేంద్రనిర్వాహకురాలు ప్రమీల,గౌసుద్దిన్, విజయ్ కుమార్, రాజేశ్వరి, దివ్య,అన్వేష్,భిషాజిత్, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కల్లెం శేషి రెడ్డి, సుంకర రమేష్, కిరణ్, భద్రా చారి, మహిళలు, యువత తదితరులు భారీగా పాల్గొన్నారు.

# వివేకవర్ధని పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





రాయికల్ జనవరి 26 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వివేకవర్ధని పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు ర్యాలీలో భాగంగా ఎన్ సి సి విద్యార్థులు చేసిన సైనిక విన్యాసాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని ఎన్ సిసి విద్యార్థులకు శిక్షణను ఇచ్చే ఉపాధ్యాయుడు నవీన్ , సైనిక శిక్షణలో తను నేర్చుకున్న శిక్షణను విద్యార్థులకు క్రమశిక్షణతో నేర్పి , భారతీయ సైనికులు శత్రు దేశాలతో పోరాడే సమయంలో చేసే సైనిక విన్యాసాలు విద్యార్థులతో చేయించి పలువురుని ఎంతో ఆకట్టుకున్నారు.

# నాగోల్ బండ్లగూడ ఎస్బిఐ పక్కన గల అడోర్ బేబీ కేర్‌లో పిల్లలకు సంబంధించిన అన్ని దుస్తువులు యాక్సిసరీస్ లభ్యం






నాగోల్/ నగర నిజం : నాగోల్ బండ్లగూడ ఎస్.బి.ఐ పక్కన అడోర్ బేబీ కేర్ న్యూ బార్న్ బేబీ స్టోర్ లో పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల పిల్లలకు సంబంధించిన అన్ని రాకలైన దుస్తువులు, ఫ్లోటింగ్ యాక్సిస్సోరీస్, లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద పుట్టిన పిల్లల నుండి ఐదేళ్ల పిల్లల వరకు బ్రాండెడ్ దుస్తువులు, యాక్సెసరీస్, ఫ్లోటింగ్, పార్టీ వేర్, రెగ్యులర్ వేర్, నార్మల్ వేర్, టవల్స్, సెటర్స్, టాయ్స్, బొమ్మలు, జబ్లాస్,బెడ్స్, ట్రేడిషనల్ వెర్స్, బాటప్స్, స్ట్రాలర్స్, వాకర్స్, బెడ్ షీట్స్, లంగోటాలు, నాప్కిన్స్, క్యాపులు, బ్లౌజెస్, బొమ్మలు, కుర్చీలు, ఉయ్యాలలు, స్టాలర్లు, బాత్ టబ్స్, సబ్బులు, ఆయిల్, పౌడర్లు, షాంపోలు, ఫుట్ వేర్ ఐటమ్స్, ఇండిపెండెన్స్ డే, రిపబ్లిక్ డే సందర్భంగా ఫ్రీడమ్ ఫైటర్స్ దుస్తులు, వివిధ పండుగల దుస్తువులు అందుబాటు ధరల్లో మంచి క్వాల్టి లో లభిస్తున్నాయని అన్నారు. ఇది తమ నాలుగో బ్రాంచ్ అని, విశేష ప్రజాదరణ ఉందని వచ్చిన మళ్ళీ మళ్ళీ వస్తారని అన్నారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు మీ బేబీ కి సంబంధించిన ఐటమ్స్ ను కొనుగోలు చేయాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాల కొరకు గూగుల్ లో ఆడోర్ బేబీ కేర్ అని టైప్ చేస్తే తెలుస్తాయని అన్నారు. ఫోన్ ద్వారా అయితే 91000 30926నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# వివేకవర్ధని పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రాయికల్ జనవరి 26 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వివేకవర్ధని పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు ర్యాలీలో భాగంగా ఎన్ సి సి విద్యార్థులు చేసిన సైనిక విన్యాసాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని ఎన్ సిసి విద్యార్థులకు శిక్షణను ఇచ్చే ఉపాధ్యాయుడు నవీన్ , సైనిక శిక్షణలో తను నేర్చుకున్న శిక్షణను విద్యార్థులకు క్రమశిక్షణతో నేర్పి,భారతీయ సైనికులు శత్రు దేశాలతో పోరాడే సమయంలో చేసే సైనిక విన్యాసాలు విద్యార్థులతో చేయించి పలువురుని ఎంతో ఆకట్టుకున్నారు.



# ఐటీసీ మాస్టర్ చెఫ్ తాజాగా ఫ్రోజెన్ రొయ్యలు, పిరి పిరీ మసాలా విడుదల




హైదరాబాద్,26, జనవరి (నగర నిజం): ఘనీభవించిన ఆహారాల విభాగంలో భారతదేశపు అత్యంత విశ్వసనీయ బ్రాండ్‌లలో ఒకటైన ఐటీసీ మాస్టర్ చెఫ్, జ్యుసి మరియు ఫ్లేవర్‌ఫుల్ అల్పాహారాన్ని కోరుకునే మత్స్య ప్రియుల కోసం పిరి పిరీ ప్రాన్స్ ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ ఫ్రోజెన్ అండ్ ఫ్రెష్ ఫుడ్స్ వైస్ ప్రెసిడెంట్ మరియు బిజినెస్ హెడ్ అషు ఫేకీ మాట్లాడుతూ వినియోగదారులు రొయ్యలను ఇష్టపడతారు కానీ వాటిని తయారు చేయడం సంక్లిష్టంగా ఉందని భావించి, వాటిని ఇంట్లో వండకుండా ఐటీసీ మాస్టర్ చెఫ్ పిరి పిరీ ప్రాన్స్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు. దీనిని సులభంగా ఉపయోగించగల మసాలా మిక్స్ సాచెట్‌లను అందించడం ద్వారా రొయ్యలకు జోడించవచ్చు అన్నారు. నిమిషాల్లో రుచికరమైన, రెస్టారెంట్ స్టైల్ రొయ్యల స్నాక్‌ను రూపొందించవచ్చు అని చెప్పారు. కొత్తగా ప్రారంభించబడిన పిరి పిరీ రొయ్యలు తాజాగా స్తంభింపచేసిన రొయ్యల యొక్క ఇర్రెసిస్టిబుల్ రసాన్ని పిరి పిరీ మసాలా మిక్స్ యొక్క నోట్స్‌తో మిళితం చేస్తాయన్నారు.రెండు పిరి పిరీ మసాలా మిక్స్ సాచెట్‌లతో పాటు వాటి సహజ రుచిని పొందేందుకు కోతకు వచ్చిన 15 గంటలలోపు స్తంభింపచేసిన రొయ్యలను ఉపయోగించి తయారు చేసిన ఈ ఆవిష్కరణ సౌలభ్యం, రుచి మరియు నాణ్యత పట్ల ఐటీసీ మాస్టర్ చెఫ్ యొక్క నిబద్ధతను సమతుల్యం చేస్తుందన్నారు. ప్రోటీన్‌తో సమృద్ధిగా మరియు నిమిషాల్లో సిద్ధంగా ఉన్న పిరి పిరీ రొయ్యలు నేటి వేగవంతమైన ఇంకా రుచిని ఇష్టపడే వినియోగదారులకు అనువైన ఎంపిక అని చెప్పారు. శీఘ్ర ఆహార ఎంపికలు లేదా ఫుడీ గెట్ టుగెదర్‌లకు ఇవి సరైనవని, సులభంగా ఉడికించే ప్రక్రియతో, ఈ రొయ్యలు ఆస్వాదించడానికి అనుకూలంగా ఉంటాయని తెలిపారు. ఐటిసి మాస్టర్ చెఫ్‌లో, అధిక-నాణ్యత, సౌకర్యవంతమైన మరియు రుచికరమైన ఆహార పరిష్కారాలతో వినియోగదారులను ఆహ్లాదపరచడం తమ ప్రయత్నం అన్నారు. తమ నాన్ వెజ్ పోర్ట్‌ఫోలియోను పటిష్ఠం చేయడం మరియు డీప్ కేటగిరీ ను బలోపేతం చేస్తుందన్నారు.ఈ లాంచ్‌తో ఐటీసీ మాస్టర్ చెఫ్ దాని సిద్ధంగా ఉన్న దాని పరిధిని విస్తరింపజేస్తూనే ఉందని, చికెన్ స్నాక్స్ మరియు చీజ్ డిలైట్స్ నుండి ఇప్పటి వరకు రుచిగా ఉండే రొయ్యలు వరకు ఉత్పాదనలు తీసుకువచ్చామన్నారు.ఆధునిక వినియోగదారుల కోసం ఆలోచనాత్మకంగా ప్యాక్ చేయబడిందని, ఐటీసీ మాస్టర్ చెఫ్ పిరి పిరి ప్రాన్స్ ప్యాక్ 212 గ్రాములు (2 మసాలా సాచెట్‌లతో సహా) ధర రూ. 275 అని, ఇప్పుడు ప్రముఖ రిటైల్ మరియు ఇ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉందని చెప్పారు.

# క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం:ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరులో ఘనంగా ముగిసిన 36వ మైత్రి ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్**

**విజేతగా నిలిచిన ఎస్సార్ గ్రూపు జట్టు**




పటాన్చెరు,నగర నిజం జనవరి 26 సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు బాల్యం నుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవడం మూలంగా మానసిక ధైర్యం, శారీరక దృఢత్వం లభిస్తుందని, నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులగా నిర్వహిస్తున్న 36వ మైత్రి ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర గలిగిన మైత్రి క్రీడా మైదానం రాష్ట్ర, జాతీయ క్రీడలకు వేదికగా నిలిచిందని తెలిపారు. ఎంతో మంది క్రీడాకారులు ఇదే మైదానంలో శిక్షణ పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. పటాన్చెరులో క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. క్రీడలపై ఆసక్తి ప్రతిభ కలిగిన పేద క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించడంతోపాటు వారి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా మినీ స్టేడియాలు నిర్మిస్తూ ప్రతి ఒక్కరిలో క్రీడలపై ఆసక్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. గత సంవత్సర కాలంగా మైత్రి స్టేడియం వేదికగా రాష్ట్ర జాతీయ క్రీడలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. అతి త్వరలో జాతీయస్థాయి మహిళా కబడ్డీ పోటీలు సైతం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనంతరం విజేతగా నిలిచిన ఎస్సార్ గ్రూప్, రన్నర్ గా నిలిచిన వన్ ఛాంపియన్ జట్లకు లక్ష రూపాయల నగదు బహుమతుల తో పాటు ట్రోఫీలను అందజేశారు.

# ప్రశంస పత్రం అందుకున్న ల్యాబ్ టెక్నీషియన్ కటకం ఉమా దేవి



మల్లాపూర్ మండలం జనవరి 26 (నగర నిజం) జగిత్యాలలో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న కటకం ఉమా దేవి సోమవారం కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. విధులలో మెరుగైన సేవలు అందించినందుకు గాను కలెక్టర్ ఆమెకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉమ దేవి ను పలువురు వైద్య అధికారులు తదితరులు అభినందించారు.

# జానంపేట గ్రామంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

**మెరుగైన వైద్యం ఉచితంగా అందించడమే జనని హాస్పిటల్ ప్రత్యేకత**




వనపర్తి జిల్లా: నగర నిజం పెబ్బేరు మండలం జనవరి 26 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)పెబ్బేరు మండలం జానంపేట్ గ్రామంలో సోమవారం నాడు 77వ స్వతంత్రం దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇ రాములు మరియు ఆర్ ఎంపీ డాక్టర్ జావిద్ , ఉప సర్పంచ్ సి నాగరాజు ఆధ్వర్యంలో జనని హాస్పిటల్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ ఎన్ జయచంద్రారెడ్డి, డాక్టర్ ప్రియాంక రెడ్డి గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు, సాధారణ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని తెలిపారు.సర్పంచ్ ఇ రాములు,మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో, హాస్పిటల్ సిబ్బంది సంపత్, మాధవి, సాయి రాఘవేంద్ర, నందిని, ప్రవళిక, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.

# రిపబ్లిక్ డే నిషేధం ఉల్లంఘనపై దాడులు

**భారీగా మద్యం సీజ్**



నగర నిజం జనవరి 26 సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం జీహెచ్ఎంసీ పరిధిలో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా మద్యం అమ్మకాలపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘించిన ఇద్దరిపై బొల్లారం పోలీసులు కేసులు నమోదు చేసి భారీ మొత్తంలో మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

నిషేధం ఉన్న రోజున అక్రమంగా మద్యం అమ్మి అధిక లాభాలు పొందాలనే ఉద్దేశంతో ముందుగానే మద్యం కొనుగోలు చేసి తమ బెల్ట్ షాపుల్లో నిల్వ ఉంచుకున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సంజయ్ మండల్, బంటారామ్ కృష్ణ అనే ఇద్దరిని పట్టుకున్నారు.సంజయ్ మండల్ వద్ద నుండి మొత్తం 21.840 లీటర్లు (రూ. 12,360/- విలువ గల) 63 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, బంటారామ్ కృష్ణ వద్ద నుండి మొత్తం 251.19 లీటర్లు (రూ. 2,95,290/- విలువ గల) 1,043 మద్యం బాటిళ్లు సీజ్ చేశారు.ఇద్దరిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నిషేధిత రోజుల్లో అక్రమ మద్యం అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# కోయిల్ సాగర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జనవరి 26,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది.భారత దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం హక్కులు కల్పిస్తూ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకున్నారు.అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆట పోటీల్లో గెలుపొందిన వారికి గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు మహిళలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగోల్ బండ్లగూడ ఇంద్రప్రస్థ కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎల్బీనగర్, జనవరి 26 (నగర నిజం) నాగోల్ బండ్లగూడ ఇంద్రప్రస్థ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, భారత రాజ్యాంగ విలువలు, దేశ స్వాతంత్ర్య ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో "అధ్యక్షురాలు ఆదిపూడి గాయత్రి" , "ప్రధాన కార్యదర్శి కాలంశెట్టి హరిబాబు,"బీజేపీ సీనియర్ నాయకులు కాలంశెట్టి లయ," "ఉపాధ్యక్షులు భూశెట్టి వరకుకుమార్," "మహిళా అధ్యక్షురాలు రోహిణి" తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యతకు, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతీక అని తెలిపారు. యువత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# అటవీశాఖ ఇబ్రహీంపట్నం రేంజ్‌కు అవార్డుల పంట



ఇబ్రహీంపట్నం, జనవరి 26 ( నగరనిజం ) : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో అటవీశాఖ ఇబ్రహీంపట్నం రేంజ్ మూడు అవార్డులను కైవసం చేసుకుంది. ఈ అవార్డులను రేంజ్ ఆఫీసర్ కె.శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కస్నా నాయక్, బీట్ ఆఫీసర్ మహేందర్ అందుకున్నారు. ఇబ్రహీంపట్నం రేంజ్ పరిధిలోని సాహెబ్‌నగర్ అటవీ ప్రాంతంలో అక్రమ కబ్జాలకు గురైన 102 ఎకరాల అటవీ భూమిని సంరక్షించి తిరిగి అటవీశాఖ ఆధీనంలోకి తీసుకురావడంలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డులు ప్రదానం చేశారు. కాపాడిన అటవీ భూమి విలువ రూ.వెయ్యి కోట్లకు మించి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారులు ఇబ్రహీంపట్నం రేంజ్ సిబ్బందిని అభినందిస్తూ, వారి సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

నగరనిజం

# "మాధవ నగర్ వెల్ఫేర్" అసోసియేషన్ ఆధ్వర్యంలో "77వ గణతంత్ర దినోత్సవ" వేడుకలు ఘనంగా నిర్వహణ

**జెండా ఆవిష్కరించిన గోపాల్ ముదిరాజ్**





ఎల్బీనగర్, జనవరి 26 (నగర నిజం) "77వ గణతంత్ర దినోత్సవ" సందర్భంగా మాధవ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో "గణతంత్ర వేడుకలు" ఘనంగా నిర్వహించాము , ఈ సందర్భంగా "గోపాల్ ముదిరాజ్" మాట్లాడుతూ ముందుగా కాలనీ ప్రజలకు "గణతంత్ర దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను, కాలనీ అభివృద్ధి కొరకు మరియు ప్రతి విషయంలో సహకరిస్తున్న కాలనీ పెద్దలు, ఈ సహకారం ఎప్పటికీ ఉండి అభివృద్ధి పదంలో నడుచుకుందామని కొనియాడారు, " స్వాతంత్ర్యం 1947 ఆగస్టున సిద్ధించినది" , "కానీ 1950వ" సంవత్సరం వివిధ దేశాలను అనుసరించి "రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు "రాజ్యాంగాన్ని రచించి గణతంత్రంగా పరిపాలన కొనసాగించే కార్యక్రమమే ఈ గణతంత్ర దినోత్సవం అని వెల్లడించారు, అదేవిధంగా "ఎస్.కె ఫౌండేషన్"ఆధ్వర్యంలో 50 మందికి మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి, చేతుల,మీదుగా బహుమతులు,అందజేశారు అని తెలియజేశారు, మద్ది కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా "ఎస్.కె ఫౌండేషన్ "ఆధ్వర్యంలో ప్రపంచీకరణ నేపథ్యంలో మన సంస్కృతి అంతరించిపోతున్న తరుణంలో ముగ్గుల పోటీలు తెలంగాణ సంస్కృతిని ఉట్టి పడేలా మన కాలనీలో నెలకొల్పడం,జరిగింది. ఈ కార్యక్రమంలోహాజరైన, వారికి బహుమానాలు,ప్రధానోత్సవం, జరిపించాము ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్,,ట్రెజరర్ రమా, విజయసేనారెడ్డి ,లక్ష్మణ్ యాదవ్, రాజేష్ యాదవ్ ,నాగేశ్వరరావు, గుప్తా, శ్రీకాంత్ గుప్తా, ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మునుకుంట్ల వెంకటరెడ్డి, గోగిరెడ్డి అంజిరెడ్డి ,కసిరెడ్డి శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, పల్లె బాల్ రెడ్డి,విక్రం, రాజు, గోవర్ధన్ రెడ్డి,గోగు శేఖర్ రెడ్డి, ముత్యాలు ,ఈశ్వర్, నారాయణరెడ్డి, రాజారెడ్డి, కృష్ణమూర్తి ,పాండయ్య ,చంద్రమౌళి, మూర్తి యాదవ్, మల్లికార్జున్ గుప్తా, సంయుక్త కార్యదర్శి ముత్యాల పుష్పమ్మ, మైనంపాటి వీణరెడ్డి ,అమల ,ప్రీతి, కల్పన, విజయలక్ష్మి, మరియు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# మంగాపూర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా 2వ వార్డు సభ్యుడు ఒగ్గు నరసింహులు**



నగర నిజం జనవరి 26 సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మంగాపూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంగాపూర్ రెండవ వార్డు సభ్యుడు ఒగ్గు నరసింహులు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ వార్డుమెంబర్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# ఆరోగ్యానికి క్రీడలు ఎంతో తోదపడతాయి...

**కనక మామిడి సర్పంచ్ శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి..**
**నాలుగు రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ క్రీడలు ముగింపు..**




మొయినాబాద్, 26 జనవరి (నగర నిజం):క్రీడలు ఆడడం వలన మానవుని ఆరోగ్యానికి శరీరధారుఢ్యాన్ని కలిగిస్తాయని కన్కమామిడి సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి అన్నారు గత మూడు రోజులుగా మైనా బాద్ మండలంలోని కనిక మామిడి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ను మల్లారెడ్డి గారి జంగారెడ్డి జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ను ఆయన కుమారుడు మల్లారెడ్డి గారి రవీందర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ను ఎంజీఆర్ క్రికెట్ గ్రౌండ్లో నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో గల క్రికెట్ క్రీడాకారులు పాల్గొని క్రీడలను ఆడుతున్నారు చివరి రోజు సోమవారము ముయ్యడంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనకమామిడి గ్రామ సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి మల్ రెడ్డి గారి రవీందర్ రెడ్డి ఇల్లు పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు వారు మాట్లాడుతూ అని తెలిపారు క్రీడలు ఆడడం వలన పోటీలలో పాల్గొని పలు గ్రామాల యువకులు క్రీడాకారులు పాల్గొని స్నేహ సంబంధాలు సంబంధాలు పెంపొందించుకోవడమే కాకుండా తమ క్రీడల్లో ప్రతిభను కనబడుచుకుంటారని గెలుపు ఓటములను సమానంగా తీసుకుని మళ్లీ గెలుపు కోసం కృషి చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్లలో జనార్దన్ రెడ్డి ఆయా గ్రామాల నాయకులు యువకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు పాఠశాలలను అభివృద్ధి చేసుకుందాం




**కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గొడుగు యాదయ్య.**
**పాఠశాలలు దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు అందరూ ముందుకు రావాలి..**

మొయినాబాద్...పాఠశాలల అభివృద్ధితో పేద విద్యార్థుల అభివృద్ధి విద్యను అందించేందుకు అందరం కృషి చేసిన వారు అవుతామని కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గడువు యాదయ్య అన్నారు దేవాలయాలు పాఠశాలలు రెండు సమానమేనని దేవాలయాలలో మనశ్శాంతి ప్రశాంతత లభిస్తుందని పాఠశాలల్లో విద్యా విజ్ఞానం పెంపొందుతుందని ఇందుకు ఈ రెండు అభివృద్ధి చేసేందుకు పార్టీలకతీతంగా ఎవరు ముందుకు వచ్చిన కాదనకుండా అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ గొడుగు యాదయ్య పేర్కొన్నారు సోమవారము మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తులు సుజాత వార్డ్ నెంబర్ ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాలలకు సొంత నిధులతో పాఠశాలలో అన్ని కొత్త రంగుల తో పాటు వివిధ బోర్డులను ఏర్పాటు నిర్వహించారు అదేవిధంగా గ్రామానికి చెందిన సయ్యదామత్ ప్రాథమిక పాఠశాలకు గేటుని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ యాదయ్య ప్రారంభించి ఆయన మాట్లాడుతూ పాఠశాలలు దేవాలయాలని దేవాలయాలు మనశ్శాంతికి భక్తులకు నిలయమని తెలిపారు పాఠశాలల్లో విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు దేవాలయాల్లో భక్తునికి మనశ్శాంతి ప్రశాంతత కలుగుతుందని ఈ రెండు ప్రజలకు ఎంత అవసరమని పేర్కొన్నారు ఇలాంటి కార్యక్రమాలు ప్రజలు సమాజం కోసం అభివృద్ధి చేయడానికి పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని పేర్కొన్నారు కేతిరెడ్డిపల్లి గ్రామంలో పాఠశాలలు దేవాలయాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని మరింత అభివృద్ధి చేసేందుకు అందరు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి గుడ్ గట్టిగా రమేష్ దారేది కృష్ణారెడ్డి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అవకాశం ఇస్తే 5వ వార్డు నుంచి పోటీచేస్తా:దీక్షిత,అశోక్ యాదవ్



నగర నిజం జనవరి 26సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం జిన్నారంమున్సిపాలిటీ లోని 5 వ వార్డు బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసిన తనకు ఆ వార్డు నుంచి అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ తరుపున పోటి చేస్తానని యువజన కాంగ్రెస్ నాయకులు దీక్షిత అశోక్ యాదవ్ పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీచేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రతి క్షణం ప్రజలతో ఉన్నాను కావున టికెట్ తనకు ఇవ్వాలన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ మరియు మెదక్ ఎంపీ కంటెస్టెడ్ నీలం మధు ముదిరాజ్ ఆశీస్సులతో 5 వ వార్డులో కౌన్సిలర్ గా పోటీచేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# బెస్ట్ ఎంప్లాయ్‌గా ,,ఆర్టీసీ డిపో మేనేజర్ ,,

**ఈ ప్రశంస పత్రం మరింత బాధ్యతను పెంచింది.**
**మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మి సుధా.**




మహేశ్వరం, జనవరి 26, (నగరనిజం) :ప్రయాణికులకు మరింత మెరుగైన ప్రయాణాన్ని కల్పించడానికి కృషి చేస్తానని మహేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మి సుధా పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ రీజియన్ లో మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మి సుధా కు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన బెస్ట్ ఎంప్లాయ్ గా ప్రశంస పత్రం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ లక్ష్మి సుధా మాట్లాడుతూ మహేశ్వరం పరిధిలోని ప్రయాణికులు మరింత సంతోషంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించేలా సేవలందించడానికి తను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానన్నారు. ఈ అవార్డు డిపో సేవా ప్రమాణాలతో పాటు మరింత మెరుగ్గాను ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిగాను ఉపయోగపడుతుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

# పురాతన దేవాలయాలు ఆయకట్టు బిర్జీలను అభివృద్ధి చేసుకుందాం

**మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎత్మార్‌పల్లి సర్పంచ్ చింతకింది ప్రవీణ్ రెడ్డి**



మొయినాబాద్,26 జనవరి (నగర నిజం):కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలలో మనందరం కృషి చేసుకొని గ్రామాలలోని పురాతన నిర్మాణాలు దేవాలయాలను అభివృద్ధి చేసుకుందామని యద్మారుపల్లి సర్పంచ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు సోమవారము మండల పరిధిలోని ఎత్తు మార్ పల్లి గ్రామపంచాయతీ ముందు ఆయన జండా ఎగరవేసి గ్రామస్తులత కలిసి గ్రామ సభను నిర్వహించారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న గ్రామసభ లో భాగంగా గ్రామంలోని పురాతన దేవాలయాలు ఆయకట్టులు చెక్ డ్యాములు వాటిని పరిశీలించి అభివృద్ధి చేసుకునేందుకు తీర్మానం చేసుకుందామని పేర్కొన్నారు ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాయని వీటిని అందరం కలిసి ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసుకునేందుకు సహకరించాలని పేర్కొన్నారు ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధికి రావడం ఎంత శుభదాయకమని తెలిపారు 26 జనవరి జెండా పండుగ రోజు గ్రామసభ ఏర్పాటు చేయడం మనందరికీ ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి




హయత్ నగర్, జనవరి 26 (నగర నిజం) హయత్?నగర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల, ఉర్దూ పాఠశాల మరియు ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చేసిన గౌరవ వందనాన్ని కార్పొరేటర్ స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన విద్యాభ్యాసం మరియు క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గణతంత్ర దినోత్సవం మన దేశానికి అత్యంత గర్వకారణమైన రోజు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి విద్యార్థి అవగాహన చేసుకుని క్రమశిక్షణతో కూడిన ఉత్తమ పౌరులుగా ఎదగాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిభలో ఏ మాత్రం తగ్గకుండా ఉన్నారని ఈ రోజు స్పష్టంగా కనిపిస్తోంది. విద్యనే ఆయుధంగా చేసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఎల్లప్పుడూ నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు దీన్ దయాల్ రెడ్డి, ఉర్దూ స్కూల్ ఉపాధ్యాయురాలు ఫాతిమా, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బి.యన్.రెడ్డి నగర్ డివిజన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**






ఎల్బీనగర్, జనవరి 26 (నగర నిజం) 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ పార్క్ (ఎన్జీవోస్ కాలనీ), దుర్గా సాయి నగర్, శ్రీరామ్ నగర్, బి.యన్.రెడ్డి నగర్ ఫేజ్--3, సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాల, సాహెబ్ నగర్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల, వైదేహి నగర్, సాయిరాం కాలనీ, శ్రీపురం కాలనీ, దుర్గా పోచమ్మ ఆటో యూనియన్ (ఎస్.కె.డి నగర్), టీవీఏడియు ఆటో యూనియన్ (బి.యన్.రెడ్డి నగర్), రంగారెడ్డి కాలనీ మహిళా సంక్షేమ సంఘం (సాహెబ్ నగర్), ఎంవిఎస్ఎస్ మైల్ స్టోన్ కాలనీల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, “గణతంత్ర దినోత్సవం మన దేశ ప్రజాస్వామ్య విలువలను గుర్తుచేసే గొప్ప రోజు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తించి దేశాభివృద్ధికి కృషి చేయాలి. ఐక్యత, సమైక్యతతో ముందుకు సాగితేనే దేశం మరింత ప్రగతిపథంలో నడుస్తుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్?నాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ యాదవ్, నాగేష్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి అఖిల్ గౌడ్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, ఠాగూర్, మనోజ్ కుమార్, సాయిరాం, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రకారం టికెట్లు కేటాయించకపోతే రాహుల్ రాష్ట్ర పర్యటనను అడ్డుకుంటాం



హైద్రాబాద్ జనవరి 26.(నగర నిజం న్యూస్)మాట ఇచ్చి విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా పుట్టగతులు లేకుండా చేస్తాంమని,రాహుల్ గాంధీ హామీకి రాష్ట్రంలో దిక్కు లేకుండా పోయిందితాము అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేయలేని రిజర్వేషన్ రేపు దేశవ్యాప్తంగా ఎలా అమలు చేస్తారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలనిడిమాండ్ చేశారు.లిబీసీ రిజర్వేషన్ల అంశాన్ని కనుమరుగు చేయడం కోసశీ రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు కుట్రపన్నాయని,సిట్ విచారణ లు, సింగరేణి స్కాములు అంటూ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని మరుగున పడేశారని దుయ్యబట్టారుపార్టీల పరంగా నైనా జనాభా దామాషా ప్రకారం 56% టికెట్లు బీసీలకు ఇవ్వాల్సిందేనాని,జనాభా దామషా ప్రకారం బీసీలకు టికెట్లు ఇవ్వని పార్టీలు బిసి ద్రోహులు

**సీఎం, పీసీసీ చీఫ్‌లు తక్షణమే మున్సిపల్ ఎన్నికలపై బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు**

బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడిప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 56% టికెట్లు ఇవ్వకుంటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర పర్యటన అడ్డుకుంటామని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. హైదరాబాదులోని అభినంద్ గ్రాండ్ హోటల్ లో బీసీ జేఏసీ కో చైర్మన్ ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల ఓట్ల కోసం అధికారంలోకి రాకముందు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జరిగిన భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ దేశంలో కులగణన జరగాలి, కులగరణ జరిగిన తర్వాత ఎవరి వాటా వారికి దక్కాలని ఊరూరా ప్రచారం చేశాడని, గత ఎన్నికల సందర్భంగా తెలంగాణ లోను రాహుల్ గాంధీ ఇదే విషయం పదేపదే చెప్పి బీసీల ఓట్లు వేయించుకున్నారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని విస్మరించి బీసీలకు అన్యాయం చేస్తూ గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని అలాగే ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం కోసం రేపో మాపో ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం చాలా అన్యాయం అన్నారు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వడం వీలుకాకపోతే పార్టీ తరఫున బీసీలకు 42 శాతం టికెట్లు కేటాయిస్తామని గతంలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీరా ఎన్నికలు సమయం జరుగుతున్న సందర్భంలో ఆ ప్రస్తావనే తీసుకురావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గతంలో బీసీలకు కాంగ్రెస్ చేసిన తప్పులను రాహుల్ గాంధీ ఒప్పుకున్నారని భవిష్యత్తులో బీసీలకు తప్పు జరగకుండా చూసుకుంటామని చెప్పి ఇప్పుడు మాత్రం ఇంత అన్యాయం బీసీలకు జరుగుతున్న రాహుల్ గాంధీ నోరు మెదపకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు పార్టీపరంగా కాంగ్రెస్ ఇవ్వాలనుకుంటే 42 శాతం కాకుండా తెలంగాణలో జరిగిన కులగలను దామాషా ప్రకారం 56% పార్టీ పరంగా కేటాయించి కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఇతర రాజకీయ పార్టీలకు కూడా ఆదర్శంగా నిలబడాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ అంశాన్ని కనుమరుగు చేయడం కోసం అధికార ప్రతిపక్ష పార్టీలు కుమ్మక్కు అయ్యాయని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వకుండా ఏ ఒక్క పార్టీ నోరు మెదపడం లేదని ఆయన ఆరోపించారు పైగా బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని డైవర్ట్ చేయడం కోసం ఫోన్ ట్రైపింగ్ సిట్ విచారణ సింగరేణి స్కాం లు అంటూ రోజుకొక డ్రామాను తెరమీద తీసుకొచ్చి రాజకీయంగా రక్తి కట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు బిసి జెఏసి కో చైర్మన్ ఉప్పరి శేఖర్ సగర అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘశీ కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ పిట్ల శ్రీధర్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ కవుల జగన్నాథం, బీసీ కల్చరల్ పోరం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీసీ జేఏసీ కన్వీనర్లు గంగిరెడ్డుల నరసింహ, శివకుమార్ వడ్డెర, గూడూరు భాస్కర్ మేరు, మాదేశి రాజేందర్, సత్యరాజ్ గౌడ్, అర్ కే ప్రసాద్, లోక్నతం, సందీప్ ముదిరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు..

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





రాయికల్ జనవరి 26 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉన్నత పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అక్కట్టుకున్నాయి. విద్యార్థుల జాతీయ జెండాల ప్రదర్శన, కోలాటం,నృత్యాలు అలరించాయి. క్రీడాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్, ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి,పాఠశాల కమిటీ చైర్మన్ మగ్గిడి శ్యామల,ఉపాధ్యాయులు వేముల మధు, కల్వకోట కార్తీక్, వేమూగంటి గిరిధర్, అంతడుపుల గంగారాజం, సిద్దె గంగారాజం, రాపర్తి నర్సయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్య సేవలకు అభినందనలు



మేడ్చల్ జనవరి 26(నగర నిజం) 77,వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అవార్డుకు నామినేట్ చేయబడిన (జుమీ)ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషన్స్ , పైలట్లు,కెప్టెన్లు (రావీ) శ్రీకాంత్, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో, డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఉమా గౌరి వారి సేవలను అభినందించి, విలువైన సూచనలను పంచుకున్నారు 108, బృందంతో పలు అంశాలపై సంభాషించారు.

# డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కిరణ్‌కు మెరిటోరియస్ అవార్డు



మేడ్చల్ జనవరి 26 (నగరం నిజం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ మను చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంబరాలలో భాగంగా పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ కు, కలెక్టర్ మను చౌదరి, మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్ చేతుల మీదుగా మెరిటోరియస్ అవార్డును అందుకున్నారు. అవార్డు అందజేసిన అధికారులకు డీఐ కిరణ్ ధన్యవాదాలు తెలిపారు.

# రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార్‌కు మెరిటోరియస్ అవార్డు



మేడ్చల్ జనవరి 26 (నగరం నిజం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ మను చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంబరాలలో భాగంగా పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మేడ్చల్ రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కుమార్ కు, కలెక్టర్ మను చౌదరి,చేతుల మీదుగా మెరిటోరియస్ అవార్డును అందుకున్నారు. అవార్డు అందజేసిన అధికారులకు ఆర్.ఐ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# అత్యుత్తమ సేవలకు గాను అవార్డు ప్రధానం



ఖమ్మం:(నగర నిజం బ్యూరో )జనవరి 26,ఖమ్మం (టేకులపల్లి): సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల టేకులపల్లి లో ఫిజిక్స్ జె.యల్. గా పనిచేస్తున్న ఎ. రీనాధరి దేవి జిల్లాస్థాయిలో బెస్ట్ ఎంప్లాయ్ అవార్డుకు ఎంపికయ్యారు .ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ గారి చేతుల మీదుగా 77 వ గణతంత్ర దినోత్సవం రోజున జె. యల్. విభాగంలో బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్నారు. ఆమె చేసిన అత్యుత్తమ సేవలకు గాను ఈ అవార్డును ప్రకటించారు.ఆమె సేవాభావం నిబద్ధతను గుర్తించి జిల్లాస్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా అవార్డు కు ఎంపిక చేయడం పట్ల, పాఠశాల ఉపాధ్యాయ బృందం, మరియు విద్యార్థులు ఆనందాన్ని వెలిబుచ్చారు ఆమెకు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సునీత ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

# బాకారం జాగీర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మొయినాబాద్, జనవరి 26 (నగర నిజం): 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాకారం జాగీర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మరియు గ్రామ నాయకులతో కలిసి ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలో ఆయన పాల్గొని విద్యార్థులు చేసిన నృత్యాలను వీక్షించి అనంతరం స్కూల్లో నిర్వహించిన ఆటల పోటీలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి ఉన్నత ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆయన కోరారు. నేటి బాలలే రేపటి భావితరాల మార్గదర్శకాలుగా నిలుస్తారని ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యల నీటిని ఒక్కొక్కటిగా పరిష్కరించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, రాధిక రాఘవరెడ్డి, ఉమా బిక్షపతి గౌడ్, ఉపేందర్ యాదవ్, బంది అనిల్, కొండకళ్ళ రవి, కొండకళ్ళ అమృత ఎల్లయ్య, కొండకళ్ల స్వాతి మహేందర్, దినేష్ రెడ్డి, మరియు వివిధ యువజన సంఘాల అధ్యక్షులు, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




మేడిపల్లి,జనవరి26(నగరనిజం)భారత 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్ జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్నినిర్వహించారు.అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు చిర్ర శ్రీధర్ రెడ్డి,సుందర్ లు మాట్లాడుతూ..... భారత రాజ్యంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యంగమని భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందనిరాజ్యంగాఫలాలుఅన్ని వర్గాలకు అందేలా మీడియా పాత్ర ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్యారిఎల్లయ్య,కోశాధికారిమరాటిమల్లేష్,సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు,నీరుడుఅంజన్ కార్యవర్గసభ్యులుశేరికరుణాకర్ రెడ్డి,బూషగణేష్,సభ్యులు సీహెచ్ రవికుమార్ ,కొండకింద సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# బండపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



వనపర్తి జిల్లా: నగర నిజం జనవరి 26 పానుగల్ మండల పరిధిలోని బండపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాలలో విద్యార్థులకు గురుకుల క్లాసులు, మంచి విద్యాబోధన తీసుకుంటూ చాలా మంచి విద్యను అందిస్తున్నందుకు మాజీ వార్డ్ మెంబర్ యుగంధర్ నాయుడు,మాజీ ఎస్ఎంసి చైర్మన్ కుమార్ నాయుడు, రాంభూపాల్ నాయుడు,రాకేష్ నాయుడు జలంధర్,రాజేందర్ నాయుడు, రాజబాబు, శాలువాతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిశ్వర్ రెడ్డి ఉపాధ్యాయుడు మధును సన్మానం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్, పెన్నులను అందజేశారు . ఉపాధ్యాయులు సాయిశ్వర్ రెడ్డి మరియు మధు మాట్లాడుతూ ఎల్లప్పుడు పాఠశాలకు సహాయ సహకారాలు అందించి పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు.

# తాండూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. మహాత్మాగాంధీ జ్యోతి బాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలకు.. 16 సీలింగ్ ఫ్యాన్స్ పంపిణీ..




నగరనిజం తాండూర్,ప్రతినిధి జనవరి 26:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని మహాత్మాగాంధీ జ్యోతి బాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలకు తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్. శరణు బసప్ప ఆధ్వర్యంలో.. పదహారు సీలింగ్ ఫ్యాన్స్ లను అందజేశారు.ఈ సందర్బంగా అధ్యక్షులు ఆర్. శరణు బసప్ప మాట్లాడుతూ..గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా విద్యార్థులకు బిసి బాలుర పాఠశాలకు 16 సీలింగ్ ఫ్యాన్స్ లను లయన్ వి. రంగారావు విరాళంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రానున్న వేసవి కాలాన్ని, విద్యార్థులకి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఫ్యాన్లు అందజేసినట్లు వివరించారు. మరో వైపు గురుకుల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేసినందుకు పాఠశాల యాజమాన్యం, తాండూర్ లయన్స్ క్లబ్ కు ధన్యవాదములు తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ ఎం. నరేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, లయన్స్ క్లబ్ సభ్యులు సల్ల దామోదర్,ఓం ప్రకాష్ సోమాని, ఆర్ డి సోని, కల్వ రవి శంకర్, పసరం బస్వరాజ్, వై గోపాల్ కృష్ణ,భోజి రెడ్డి, గూలి శివకుమార్,ధనుంజయ, వై.బసనప్పతదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



వనపర్తి జిల్లా : నగర నిజం జనవరి 26(జిల్లా కేంద్రంలోని సోమవారం నాడు స్వామి వివేకానంద చౌరస్తాలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దేశభక్తి నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారతదేశం రాజ్యాంగాన్ని స్వీకరించి ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందని గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా, రాజ్యాంగం మనకు అందించిన హక్కులు, స్వేచ్ఛలతో పాటు దేశం పట్ల మనపై ఉన్న విధులు, బాధ్యతలను గుర్తు చేసే అత్యంత ప్రాముఖ్యమైన దినమని తెలిపారు.విద్యార్థుల్లో జాతీయ భావనను, రాజ్యాంగ విలువలను పెంపొందించడమే ఏబీవీపీ ప్రధాన లక్ష్యమని, దేశ ఐక్యత, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కులు కాలరాయబడినప్పుడు రాజీపడకుండా ప్రశ్నించడమే నిజమైన గణతంత్ర స్ఫూర్తి అని పేర్కొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడుతూ స్వాభిమానంతో కూడిన బలమైన భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులను చైతన్యవంతం చేసి దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు నడిపించడంలో ఏబీవీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి త్రివర్ణ పతాకం కింద ఐక్యంగా నిలబడి రాజ్యాంగాన్ని గౌరవిస్తూ వికసిత భారత నిర్మాణానికి కట్టుబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.భారతదేశం ప్రపంచ దేశాలన్నిటికన్నా గొప్పదైన దేశమని, భారతదేశాన్ని పోల్చాలంటే మరో భారతదేశమే ఉండాలని వ్యాఖ్యానించారు. జాతీయ జెండా గౌరవం కోసం ఎంతో మంది విద్యార్థి పరిషత్ నాయకులు ప్రాణాలర్పించారని, వారి ఆశయాలను కొనసాగించడం నేటి విద్యార్థుల బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ విభాగ ప్రతినిధి గోవిందు గుప్తా, నగర కార్యదర్శి కార్తీక్, టౌన్ సంయుక్త కార్యదర్శి బంటి,నితిన్,సిద్దు,జగదీష్, వినోద్,పరమేష్, అనిల్,అరవింద్,శశాంక్, తదితర ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంద్రేశం మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



ఇంద్రేశం / పటాన్చెరు :సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం మున్సిపల్‌లో ఉన్న ఇంద్రేశం గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన మల్లన్న జాతర ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర నిర్వాహకులు ముఖ్య అతిధిని శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రేశం మాజీ ఉపసర్పంచ్ బండి హరిశంకర్, మాజీ మార్కెట్ చైర్మన్ బాయ్ కాడి విజయ్ కుమార్, గ్రామ పెద్దలు దుర్గారెడ్డి, పీఎన్?ఆర్ టౌన్షిప్ అధ్యక్షులు నాగరాజు, జాతర నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లాలో 77వ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





వనపర్తి జిల్లా: నగర నిజం జనవరి 26 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజ్ ) వనపర్తి జిల్లాలో సోమవారం నాడు నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాలిటెక్నిక్ కళాశాలలో ఆవరణంలోని ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణలు స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా, ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, వైద్యం అందించి వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారుభారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించి, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం "మహాలక్ష్మి పథకం". ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఆర్?టి?సి పల్లెవెలుగు మరియు ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు మరియు ట్రాన్స్ జెండర్ లకు 9 డిశంబర్, 2023 నుండి ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు చూపి ఉచితంగా ప్రయాణం చేసే వీలు కల్పించడం జరిగిందన్నారు.వనపర్తి జిల్లాలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటినుండి ఇప్పటి వరకు దాదాపు 2 కోట్ల 97 లక్షల మంది మహిళలు ప్రయాణించి 126 కోట్ల 34 లక్షల రూపాయల లబ్ధిపొందడం జరిగిందని, మహాలక్ష్మి పథకం క్రింద కేవలం 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద వనపర్తి జిల్లాలో 85,237 మందికి లబ్ధి చేకూరుతోందన్నారు. మహిళా శక్తి పథకము కింద మండల మహిళా సమాఖ్యల ద్వారా 10 ఆర్.టి.సి బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని, వీటి ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు దాదాపుగా రూ.69 వేల చొప్పున మొత్తం 6 లక్షల 94 వేల రూపాయలు ఆదాయం వారికి లభిస్తుందన్నారు.జిల్లాలోని అమరచింత మరియు వనపర్తి మండలాల లో "కుసుమ్ ప్రాజెక్టు" ద్వారా మండలానికి ఒకటి చొప్పున 2 మెగా వాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా మిరాస్ పల్లి గ్రామము కొత్తకోట మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం ఒక ఎకరం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. మహిళా జిల్లా సమాఖ్య భవన నిర్మాణం కొరకు 5కోట్ల రూపాయల నిధులు మంజూరై పనులు వేగంగా కొనసాగుచున్నాయన్నారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఒక నాణ్యమైన చీర అందించే ఉద్దేశంతో వనపర్తి జిల్లాలోని 1 లక్ష 22 వేల 472 మంది మహిళా సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ తో మెరుగైన వైద్య సేవలుపేదలకు మెరుగైన వైద్యసేవ, వైద్య సదుపాయాల కల్పన అందించడానికి ప్రభుత్వం ఖచ్చితమైన ఆలోచనతో ఉందని, గతంలో ప్రారంభించిన "రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని" ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా పెరిగిన వైద్య ఖర్చులు, మరియు వైద్య సేవలను మరింత పెంచి పదిలక్షల రూపాయల వరకు ఉచితవైద్యం పొందేలా పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు గొప్ప సహాయం కల్పిస్తుందని, ఈ పథకం వల్ల వనపర్తి జిల్లాలో 22,051 మంది ఉచిత వైద్య చికిత్సలు అందించడం వలన 57 కోట్ల 37 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రైతు రుణ మాఫీరుణమాఫి గురించి కలెక్టర్ మాట్లాడుతూ రూ.2 లక్షల లోపు ఋణం తీసుకున్న రైతులకు ఏకకాలంలో పంట ఋణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60,545 మంది రైతులకు 480 కోట్ల 91 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులకు భీమా కల్పించాలనే ఉద్దేశముతో 18 నుండి 59 సంవత్సరాల వయసు కల్గిన రైతులు మరణిస్తే వారి వారసులకు రైతు భీమా పథకం క్రింద ఐదు లక్షల రూపాయలు అందచేయడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 245మంది రైతులకు, 12కోట్ల 25లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు.అదేవిధంగా, రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతుకు సంవత్సరానికి ఒక ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో వానాకాలం 2025 సీజన్ కు గాను 1 లక్ష 75 వేల మంది రైతులకు ఎకరాకి 6 వేల చొప్పున 205 కోట్ల 93 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమచేయడం జరిగింది. సన్నరకం వరికి మద్ధతు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వానాకాలం 2025-26 సీజనులో వనపర్తి జిల్లాలో 30 వేల మంది రైతులకు 76 కోట్ల 18 లక్షల రూపాయలు బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ వానాకాలంలో 395 కొనుగోలు కేంద్రాల ద్వారా 2 లక్షల 86 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టడానికి ప్రతి రేషన్ కార్డ్ దారునికి సన్న బియ్యం అందించే ఉద్దేశంతో వనపర్తి జిల్లాలో 1,80,857 రేషన్ కార్డుల ద్వారా సన్న రకం బియ్యం పంపిణీ చేయడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లా లో 10,847 కొత్త రేషన్ కార్డుల తో పాటు 66,929 మంది అదనపు కుటుంబ సభ్యులను కూడా ఇదివరకే ఉన్న కార్డులలో చేర్చడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళు పథకంఇందిరమ్మ ఇళ్ళు పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుందని, అర్హులైన నిరుపేదలకు స్వంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు.మన జిల్లాలో 6,047 గృహాలను మంజూరు చేయడం జరిగింది. దీంట్లో 73 % గృహాల నిర్మాణం ప్రారంభించగా ఇప్పటివరకు 51 గృహాలు నిర్మాణ పనులు పూర్తయి ఇదివరకు ఇల్లు లేని నిరుపేదలు మారారని యజమానులుగా చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. దీనికి గాను ఈ పథకం కింద ఇప్పటివరకు మన జిల్లాలో 81 కోట్ల 71 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.గృహజ్యోతి పథకంగృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోందని, వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకూ 83,882 మందికి జీరో బిల్లులు జారీచేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకూ ప్రభుత్వం 41 కోట్ల 7 లక్షల రూపాయల సబ్సిడీని అందచేయడం జరిగిందన్నారు. "చేయూత" పథకం ద్వారా వికలాంగులు, వృద్దులు, వితంతువులు, మరియు ఇతర అర్హులైన పేద ప్రజలకు ప్రతి నెలా పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, వనపర్తి జిల్లాలో 70,909 మందికి నెలకు 17 కోట్ల 61 లక్షల రూపాయలు పెన్షన్ ఇవ్వడము జరుగుచున్నది.వనపర్తి జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా అన్ని మౌలిక వసతులు సమకూర్చడం వలన జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు పెరగడం జరిగిందని, తద్వారా ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రిలో పట్ల నమ్మకం ఏర్పడుతోందన్నారు. వనపర్తి జిల్లా లో హాస్పిటల్ నిర్మాణం కొరకు 203 కోట్ల 95 లక్షల రూపాయలు మరియు 11 కోట్ల 20 లక్షల రూపాయల అంచనాతో పెబ్బేర్ లో 50 పడకల Community Health Centre (CHC) నిర్మాణం కొరకు గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి గారు శంఖుస్థాపన చేయడం జరిగిందని, ఇట్టి పనులు వేగంగా ముందుకు వెళుతున్నాయన్నారు. వనపర్తి జిల్లాలో మిషన్ మధుమేహ ద్వారా గత సంవత్సరం లో 19,643 మంది మధుమేహ బాధితులను గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం మిషన్ మధుమేహ దృష్టి అనే మరో కార్యక్రమాన్ని 100 రోజుల ప్రణాళిక లక్ష్యం గా ప్రారంబించామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మూడు బృందాల ద్వారా Artificial Intelligence (AI) Screening Equipment 26,472 మందికి పరీక్షలు నిర్వహించగా 406 మందికి రెటినోపతి ఉన్నట్లు గుర్తించి చికిత్స కోసం కంటి ఆసుపత్రి కు పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వనపర్తి నందు వసతి గృహాలు మరియు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ల నిర్మాణం కొరకు 13 కోట్ల 50 లక్షలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. మధ్యాహ్న భోజనం వంట రోజు ఆహారం వండే వారితో పాటు బడి పిల్లల ఆరోగ్య సంరక్షణ కొరకు జిల్లా లోని 497 పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని ఎల్పిజి గ్యాస్ ద్వారా వంట చేయడానికి 10 లక్షల 93 వేల రూపాయలు నిదులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2025-26 సంవత్సరానికి పీఎం శ్రీ ర్యాంకింగ్ లో మన జిల్లా రాష్ట్రం లో మొదటి స్థానాన్ని సాదించిందని తెలియ జేయడానికి సంతోషిస్తున్నానన్నారు జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు మొత్తం 73 కేసులు నమోదు చేసి, 113 మందిని అరెస్టు చేయడం జరిగింది. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.వనపర్తి జిల్లాలో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 5 వేలకు పైగా కేసులు పరిష్కరించడం జరిగింది. న్యాయం అందిస్తూ ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం పెంచి కోర్టులపై భారం తగ్గించడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ పాఠశాలల విద్యార్థుల దేశభక్తి నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును ముఖ్య అతిథులు సందర్శించి ప్రశంసించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు, శాసనసభ్యుల ద్వారా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెప్మా సంఘాలకు రూ. 23.14 కోట్ల బ్యాంక్ లింకేజ్ చెక్కును అందజేసారు. జిల్లాలోని టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేయడం జరిగింది. అర్హులైన దివ్యాంగులకు ఉపకారణాల పంపిణీ లో భాగంగా ఐదు మూడు చక్రాల స్కూటీలు, నాలుగు లాప్టాప్ లు, రెండు 5జి స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌కు వెంటనే స్పందించి నిండు ప్రాణాన్ని కాపాడిన హద్నూర్ ఎస్ఐ సుజిత్



నగర నిజం జనవరి 26 సంగారెడ్డి జిల్లా: సోషల్ మీడియా ద్వారా వచ్చిన సమాచారంతో వేగంగా స్పందించి ఒక యువతి ప్రాణాన్ని కాపాడిన ఘటన సంగారెడ్డి జిల్లా హద్నూర్ మండలంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే, హద్నూర్ మండలానికి చెందిన పాలిటెక్నిక్ పూర్తి చేసిన యువతి లవ్ ఫెయిల్యూర్ కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. ఈ విషయాన్ని గమనించిన జిల్లా సోషల్ మీడియాను పర్యవేక్షిస్తున్న పోలీసు సిబ్బంది వెంటనే హద్నూర్ ఎస్ఐ సుజిత్‌కు సమాచారం అందించారు.సమాచారం అందగానే ఎస్ఐ సుజిత్ తన సిబ్బందితో కలిసి యువతి ఉన్న వ్యవసాయ పొలాల లొకేషన్‌కు చేరుకుని ఆమెకు ధైర్యం చెప్పారు. ప్రేమ విఫలమైనంత మాత్రాన జీవితం ముగిసినట్లుకాదని, భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, విద్యపై దృష్టి సారించాలని నచ్చచెప్పడంతో యువతి మనసు మార్చుకుంది.అనంతరం యువతిని సురక్షితంగా ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. తమ కుమార్తె ప్రాణాన్ని కాపాడినందుకు హద్నూర్ ఎస్ఐ సుజిత్‌కు యువతి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవానికే రాజ్యాంగ ఉల్లంఘనా..?

## "మండల కార్యాలయంలో జెండా ఆవిష్కరణపై సందేహాలు"

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాక విధానంపై విమర్శలు..?





వలిగొండ, 26, జనవరి (నగర నిజం) :77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో అధికారుల అవగాహనపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి దశరథ నాయక్, మండల పంచాయతీ అధికారి సైద అర్జుమన్ బాను, నూతనంగా ఎన్నికైన వలిగొండ గ్రామ సర్పంచ్, వలిగొండ ఎస్ఐ యుగంధర్, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ పతాకాన్ని జెండా ఆవిష్కరణ రూపంలో నిర్వహించాల్సి ఉంటుంది. రాజ్యాంగ నియమాల ప్రకారం సోమవారం రోజున జెండా ముందుగానే పైకి కట్టబడి ఉండి, కేవలం ఆవిష్కరణ మాత్రమే చేయాలి. కానీ ఈ కార్యక్రమంలో జెండాను కింది నుంచి పైకి గుంజడం జరిగింది. ఇది స్వాతంత్ర్య దినోత్సవం నాడు పాటించే జెండా ఎగరవేత విధానానికి సంబంధించిన ప్రక్రియగా పేర్కొనబడుతోంది.గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం మధ్య ఉన్న తేడా తెలియకుండానే ఒక మండల స్థాయి అధికారి ఇలా వ్యవహరించడంపై ప్రజలు, అవగాహన కలిగిన వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అధికారులే ఈ తరహా తప్పిదాలకు పాల్పడితే సామాన్య ప్రజలకు వెళ్లే సందేశం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కనీస ప్రోటోకాల్ అవగాహన లేకుండా జాతీయ పండుగలు నిర్వహించడం ఎంతవరకు సముచితమని పలువురు నిలదీస్తున్నారు

# జమ్మాపూర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు







కొల్లాపూర్ జనవరి 26 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలంలోని జమ్మాపూర్ గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, విద్యావంతులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచు అన్నే మల్లయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయు వీర శేఖరాచారి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.ఎర్రం నాగేంద్రం మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను, రాజ్యాంగ హక్కులను మనిషి నైతిక విలువలను, విద్యా ప్రాముఖ్యతను, అధికారంలో ఉన్నప్పుడు గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలో తెలిపారు. ఎన్నికలు అయిపోయాయని అయిపోయాక గ్రామ ప్రజలు అందరూ ఒకటిగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని క్లుప్తంగా వివరించారు. అనంతరం ఎర్రం చంద్రయ్య మాట్లాడుతూ....రాజ్యాంగం నిర్మాణం రాజ్యాంగ పరిషత్తు తదితర అంశాలపై గ్రామ ప్రజలకి వివరించారు. అనంతరం గ్రామ యువకులు అంబులెన్స్ గోవిందు, బాలు విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ చేశారు. విద్యార్థులు వివిధరకాల కళలు ప్రదర్శించారు. అనంతరం వివిధ వక్రుత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అందజేశారు. పెద్దలు సురేష్ శెట్టి మాట్లాడుతూ.... పాఠశాల అభివృద్ధి కోసం తప్పనిసరి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తాము ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, ప్రజా ప్రతిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యావంతులు, మాజీ ప్రజాప్రతినిధులు సర్పంచు అన్నే మల్లయ్య, ఉపసర్పంచు, శివనీల చంద్రశేఖర్, మాజీ సర్పంచు వంగూరు భాస్కర్ రెడ్డి, బోయిని చెన్నమ్మ నాగరాజు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డా ఎర్రం నాగేంద్రం, వార్డు సభ్యులు మల్లెపు రాజు, ఎర్రం లక్ష్మీ, బోయిని శ్రీధర్, కొంకలి వెంకటమ్మ, బి, నాగరాజు , కొంకలి కురుమయ్య, బీరయ్య, సుంతాన్, మాజీ ఎంపీటీసీ కురుమయ్య, పుట్ట గోపాల్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాలు, మల్లెపు గోవిందు, ఎర్రం రాములు, గోపాల కృష్ణ, మాజీ ఊపసర్పంచు బి.నాగరాజు, బి.శ్రీను, సకిన బీరయ్య, గోపాల్, ట్రాక్టర్ బిచ్చయ్య డీలర్ బిచ్చయ్య, గ్రామ పెద్దలు, అంగన్వాడీ కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయడమే లక్ష్యం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





నగర నిజం తాండూర్ ప్రతినిధి జనవరి 26:వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని మహిళలకు "ఇందిరా మహిళ శక్తి చీరల" పంపిణీకి శ్రీకారం.తాండూరు మున్సిపల్ కార్యాలయంలో మెప్మా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చీరలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..రేవంతన్న సర్కారు మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు.పట్టణంలో ఉన్న మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ ద్వారా ఇప్పటికే దాదాపు రూ.25 కోట్ల అందించాం.ప్రజా ప్రభుత్వంలో మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయడమే లక్ష్యం.ప్రజాప్రభుత్వంలో ఏ పథకం తెచ్చిన మహిళలకు ప్రత్యేక ప్రధాన్యత ఉంటుంది.మున్సిపల్ అభివృద్ధిలో ఆర్.పీ ల పాత్ర కీలకం.గతంలో మాదిరిగా కాకుండా నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నాం.ఉగాది పండగ వరకు అందరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తాం.మహిళలను మహారాణులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.కొంత మంది చేసే తప్పుడు ప్రచారాలు నమ్మల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, ఆర్పీలు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల అడుగు జాడల్లో నడవాలి - సామాజిక వేత్త కందకట్ల సిద్ధురెడ్డి

**సాతంరాయి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కందకట్ల సిద్దు రెడ్డి, సినీ హీరో ఇంద్రసేన్, రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్**





రాజేంద్రనగర్, జనవరి 26(నగరనిజం ప్రతినిధి):దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి పిలుపునిచ్చారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు భారతజాతి స్వాతంత్ర్య ఫలాలను పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని సాతంరాయి జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన జెండా పండుగ వేడుకలో సామాజికవేత్త కందకట్ల సిద్ధురెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా ప్రముఖ సినీ నటుడు ఇంద్రసేన్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి.... విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులతో పాటు యువత మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టారని, అలాంటి త్యాగదనుల ఆశయాల సాధన కోసం విద్యార్థులు, యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కందకట్ల సిద్దు రెడ్డి అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత జాతికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశానికి దిశా నిర్దేశం చేసిందని కందకట్ల సిద్దు రెడ్డి గుర్తు చేశారు. మరోవైపు విద్యార్థులను చదివించడానికి వారి తల్లిదండ్రులు ఎంతగానో కష్టపడుతుంటారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో పైకి ఎదగాలని కందకట్ల సిద్దు రెడ్డి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న కందకట్ల సిద్దు రెడ్డిని సినీ నటుడు ఇంద్రసేన్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ఎంతగానో ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం సొంత ఖర్చులతో సిద్దు రెడ్డి చేస్తున్న కృషి అందరికీ ఆదర్శనీయమని వారు కొనియాడారు. సమాజంలోని ప్రతి ఒక్క యువత కందకట్ల సిద్దు రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని సమాజసేవ కోసం కృషి చేయాలని ఇంద్రసేన్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నేత నరేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సామాజికవేత్త కందకట్ల సిద్ధురెడ్డి పాటు సినీ నటుడు ఇంద్రసేన ను స్కూల్ ఉపాధ్యాయులు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.



# కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా  ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి






కొల్లాపూర్ జనవరి 26 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో పట్టణ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు, చాకలి ఐలమ్మ , తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి వారి త్యాగాలను గుర్తు చేస్తూ మౌనం పాటించారు. రాజ్యాంగం ద్వారా దేశంలోని పేదలు, బడుగు వర్గాలకు న్యాయం, రక్షణ, గౌరవం అందించిన అంబేద్కర్  సేవలు శాశ్వతంఅని, ఆయన చూపించిన మార్గంలో సాంఘిక సమానత్వం, హక్కులతో పాటు బాధ్యతలను పాటించడం మనందరి బాధ్యత. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణంఅన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమం లో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నగర నిజం తాండూర్ ప్రతినిధి జనవరి 26::తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్  జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గణతంత్ర దినం అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, రాజ్యాంగం ఇచ్చిన హక్కులను గుర్తు చేసుకుని, వాటిని కాపాడే బాధ్యతను ప్రతి పౌరుడు స్వీకరించాల్సిన రోజు. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాలు సాగాలని జనసేన పార్టీ స్పష్టమైన సిద్ధాంతం" అని అన్నారు. అబద్ధాలు, అవినీతి రాజకీయాలకు తావులేకుండా, నిజాయితీగా ప్రజల తరఫున నిలబడే రాజకీయ ఉద్యమమే జనసేన అని ఆయన స్పష్టం చేశారు. దేశం ముందుకు సాగాలంటే ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని, ఆ దిశగా జనసేన పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధారం రాజలింగం, ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, కావ్య , సిరీషా, సుధాకర్  నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జన సైనికులు పెద్ద సంఖ్యలో తదితరులు  పాల్గొన్నారు...

# ఎస్వీజీ కార్యాలయం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్వీజీ ప్రతినిధి రాచమల్ల సురేష్



రాజేంద్రనగర్, జనవరి 26(నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ 18 పరిధిలోని ఎస్వీజీ డెవలపర్స్ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్వీజీ డెవలపర్స్ సంస్థ మేనేజింగ్ పార్ట్నర్ రాచమల్ల సురేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల త్యాగాల ఫలితంగా దక్కిన స్వాతంత్ర్య ఫలాలను ప్రతి ఒక్కరూ ఆస్వాదిస్తున్నారని రాచమల్ల సురేష్ పేర్కొన్నారు. ప్రధానంగా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా దేశ ప్రజలంతా సమాన హక్కులు పొందగలుగుతున్నారని అభిప్రాయపడ్డారు. మరోవైపు కస్టమర్లు, శ్రేయోభిలాషులకు ఎస్వీజీ డెవలపర్స్ గ్రూప్ తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శంషాబాద్ పరిధిలోని ఊటుపల్లి, తొండుపల్లి ప్రజానీకంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ ప్రజానీకానికి రాచమల్ల సురేష్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర నేత ఆనంద ముదిరాజ్, స్థానిక నేతలు విశ్వనాథం అలియాస్ నాదం, రాచమల్ల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదరణ పొందిన నేతగా పట్లోళ్ల నర్సిములు

## బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా, 10వ వార్డ్ ఎన్నికల బరిలో నర్సిములు



నగర నిజం తాండూర్,ప్రతినిధి జనవరి 26:వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే తీవ్ర పోటీ నెలకొననున్నది. మున్సిపల్ పరిధిలోని పలు వార్డ్ లలో రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల కొలహలం, వాతావరణం వేడెక్కనున్నాయి.తెలంగాణ ఏర్పాటు ఆయినప్పటినుంచి  రెండు సార్లు తాండూర్ మున్సిపాలిటీని బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ పీఠన్ని కైవసం చేసుకుంది. మరోవైపు తాజాగా.. బి ఆర్ ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా పట్లోళ్ల నర్సిములు పదవ వార్డ్ నుంచి ఎన్నికల బరిలో ఉండనున్నట్లు జోరుగా ముమ్మర ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు తెలియ వస్తున్నది. ఇదిలా ఉండగా చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సిములు ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేశారు. అన్ని వర్గాల ప్రజలతో, అందరితో కలివిడిగా ఉంటూ ప్రజల మద్దతు తో ముందుకు వెళుతూ ప్రజాదరణ పొందిననేతగా మంచి గుర్తింపు ఉంది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీ తో గెలుపొందేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ముందుకు దూసుకుపోతున్నారు.

# అన్నారంలో ప్రత్యేకంగా గణతంత్ర దినోత్సవం

## విద్యార్థులకు యాభై వేల ఖర్చుతో పాఠశాలకు పెయింటింగ్  వితరణ చేసిన ఉపసర్పంచ్






కొల్లాపూర్ జనవరి 26 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నారం తండ పాఠశాలలో సోమవారం  సర్పచ్ కృష్ణమ్మ విద్యార్థులుకు స్టీల్ వాటర్ బాటిల్ ఇవ్వడం జరిగింది. ఉపసర్పంచ్ బాల్య నాయక్ కుమారుడు కృష్ణ పాఠశాలకు 50000/- విలువ గల పెయింటింగ్ బొమ్మలు వేయించడం జరిగింది.అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లలిత మైబుష్ 10వేలు విలువ గల స్పీకర్ సెట్,రామ్ సింగ్  టీవీ,బాలు నోటు పుస్తకాలు, ప్రేమ్ పెన్ పెన్సిల్ పాఠశాలకు అందించడం జరిగింది. పాఠశాల తరుపున ప్రధానోపాధ్యాయులు బిచ్య ఉపాధ్యాయురాలు చెన్నమ్మ శాలువాతో సన్మానించడం జరిగింది  కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రొసీడింగ్ కాపీని అందించిన సర్పంచ్




రాయికల్ జనవరి 26 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్ల వాయి ప్రాథమిక పాఠశాలకు మరుగుదొడ్ల నిర్మాణానికి 4 లక్షలు మంజూరు కాగా , గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం సర్పంచ్ ఆకల మల్లేశం ప్రధానోపాధ్యాయునికి ప్రొసీడింగ్ కాఫీ అందజేశారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో నిదుర మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు - రాష్ట్ర కాంగ్రెస్ నేత రాచమల్ల సిద్దేశ్వర్-

## శంషాబాద్ పరిధి సిద్ధాంతి లోని పలు ప్రాంతాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాచమల్ల సిద్దేశ్వర్

## జాతీయ పతాకాలను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సిద్దేశ్వర్




రాజేంద్రనగర్, జనవరి 26(నగరనిజం ప్రతినిధి):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించడం ద్వారా పరిపాలనను ఏ విధంగా సాగించాలో వివరిస్తూ దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. సోమవారం నాడు దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధి సిద్ధాంతి లోని పలు బస్తీల్లో పర్యటించిన రాచమల్ల సిద్దేశ్వర్.... జాతీయ జెండాలను ఆవిష్కరించి ప్రజలకు జెండా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిద్ధేశ్వర్.... అంబేద్కర్ గొప్ప మేధావి అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రచించడానికి వేసిన కమిటీకి అంబేద్కర్ నాయకత్వం వహించారని, ఆయన చూపిన బాటలో భారత జాతి పయనిస్తోందని గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టడానికి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని సిద్దేశ్వర్ కొనియాడారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ తో పాటు మహనీయుల ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# శివాలయంలో అన్నదానం చేసిన మాజీ సర్పంచ్ చెన్నమ్మ నాగరాజు



కొల్లాపూర్ జనవరి 26 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) మన గ్రామంలో శివమాల ధరించిన శివభక్తులకు మల్లయ్య స్వామి గుడి దగ్గర మాజీ సర్పంచ్ చెన్నమ్మానాగరాజు గారు అల్పాహారం వితరణ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్, కోమారి శివలిల చంద్రశేఖర్, కొంకలి కురుమూర్తి, బోయిని నాగరాజు, బోయిని శ్రీధర్,మరియు  బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, ప్రవీణ్, రాముడు, లాల్ పాష, అర్జున్, గుజ్జ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామానుజనగర్ కాలనీలో స్నేహ ఫ్రెష్ చికెన్ సెంటర్ ఘనంగా ప్రారంభోత్సవం



మునగనూరు , జనవరి ,26 , నగర నిజం :మునుగనూరు గ్రామ పరధి లోని శ్రీరామానుజనగర్ కాలనీ వీధి నెంబర్ 15 చౌరస్తాలో స్నేహ ఫ్రెష్ చికెన్ సెంటర్ నేడు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్ ప్రకటించినట్లు ప్రొప్రైటర్ యానాల జలంధర్ రెడ్డి తెలిపారు. ఒక కేజీ చికెన్ కొనుగోలు చేసిన వారికి 4కోడిగుడ్లు పూర్తిగా ఉచితంగా ఇవ్వబడునని పేర్కొన్నారు. ఈ సువర్ణావకాశాన్ని కాలనీవాసులు గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ వ్యాపారాన్ని ప్రోత్సహించి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాలనీ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోల్డెన్ మెన్ ఆఫ్ తెలంగాణ ఓపెన్ బాడీ బిల్డింగ్ అండ్ మెన్స్ ఫిజిక్ చాంపియన్షిప్ 2026 విజేత- అమర్ రాయ్





హైదరాబాద్ ,జనవరి ,26, నగర నిజం:ప్రతిష్టాత్మకమైన "గోల్డెన్ మెన్ ఆఫ్ తెలంగాణ ఓపెన్ బాడీ బిల్డింగ్ అండ్ మెన్స్ ఫిజిక్ చాంపియన్షిప్ 2026 హైదరాబాదులోని ముసారంగాబాద్ అత్యంత వైభవంగా జరిగింది. ఈ పోటీలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాడీ బిల్డర్లు ఉత్సాహంగా పాల్గొని తమ కండర సౌష్టవాన్ని ప్రదర్శించారు.పోటీలను వీక్షించేందుకు భారీ సంఖ్యలో క్రీడాభిమానులు తరలివచ్చారు. వివిధ విభాగాల్లో హోరాహోరీగా సాగిన ఈ పోటీలో క్రీడాకారులు తమ అద్భుతమైన శారీరక దారుఢ్యాన్ని ప్రదర్శించి న్యాయనిర్ణేతలను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ముఖ్యంగా, వేదికపై నంబర్ 61 ధరించిన క్రీడాకారుడు తన అత్యుత్తమ ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రథమ బహుమతిని అందుకున్నాడు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు క్రీడాకారులను అభినందిస్తూ, బాడీ బిల్డింగ్ క్రీడకు మరింత ఆదరణ పెరగాలని ఆకాంక్షించారు. విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ చాంపియన్షిప్ యువతలో శారీరక దృఢత్వం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల ఆసక్తిని పెంచేందుకు దోహదపడిందని అతిథులు తెలిపారు.

# ఘనంగా విశ్వలింగాయత్ ట్రస్ట్ ముద్రించిన బసవ డైరీ, క్యాలెండర్ 2026 ఆవిష్కరణ





మలక్ పేట్,జనవరి ,26, (నగర నిజం) : విశ్వలింగాయత్ ట్రస్ట్ రూపొందించినబసవ డైరీ 2026, ప్రగతిశీల వీరశైవ సేవ సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ మలక్ పేట్ లోని డి మార్ట్ పక్కనగల శుభకరీ ఫంక్షన్ హాల్ రెండవ ఫ్లోర్లో శనివారం నాడు విశ్వలింగాయత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన బి.బి పాటిల్ మాజీ పార్లమెంట్ సభ్యులు చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనని ఆహ్వానించిన ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 17 సంవత్సరాల నుండి ఈ విధంగా బసవ డైరీ క్యాలెండర్ ఆవిష్కరించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పసారం శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. ఈ విధంగానే ఇంకా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం అధ్యక్షులు పసారం శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 17 ఏళ్ల నుండి నిర్విరామంగా డైరీ క్యాలెండర్ ఆవిష్కరించడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని అన్ని వీరశైవ లింగాయత్, జంగమ సమాజాల అభినందనలతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, విశ్వ లింగాయత్ ట్రస్ట్ ముదిరించిన బసవ డైరీ చూడడానికే కాకుండా అందులో ప్రతి పేజీలో బసవ వచనాలతో పాటు శివశరణ ఫోటోలు వారి జయంతి తేదీలు దానితోపాటు మన సమాజంలో కావలసిన వివిధ రంగాలలోని ఫోన్ నెంబర్లు అందులో ఉండడం అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుంది. ఈ బసవ డైరీ మన తెలుగు రాష్ట్రాల్లోనే కాక కర్ణాటక తమిళనాడులో కూడా ఎన్నో మన్ననలు పొందినది. ఈ సభకు వాలి బసవరాజు, బండపల్లి శివశర్మ సభ అధ్యక్షత వహించడం జరిగినది. పూజ్య శ్రీ విశ్వనాథం స్వామి, పురాణం నాగయ్య స్వామి, శ్రీధర్ పంతులు వేదమంత్రాలతో డైరీ, ప్రగతిశీల వీరశైవసేవ సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ ముఖ్య అతిథుల చే ఘనంగా జరిగినది. పూజ్యశ్రీ గురుజి సిద్ధిప్రజ నందు స్వామి, జంగమ మహేశ్వరులు బసవేశ్వర చిత్రపటానికి పూజను నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బీవీ పటేల్, తెలంగాణ వీర శైవ లింగాయత్ ఫెడరేషన్ వైస్ చైర్మన్ మాదాపూర్ వీర మల్లేష్, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, సంకటాల సోమేశ్వర్, రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్, రిటైర్డ్ తహసిల్దార్ వై.శివప్రసాద్, ప్రసాది మధు శేఖర్, కొంక రాజేశ్వర్, ఇప్పపల్లి నరసింహులు, సింగిరి కేరి సతీష్, సూర్యాపేట ఉమామహేశ్వర్, ఆలూరి ఈశ్వర్ ప్రసాద్, కంది మల్లికార్జున్, చెల్మెడ బసవరాజు, విజయ్ రాం, ప్రశాంతి హిల్ కాలనీ అసోసియేషన్ బడంగ్పేట్ కోశాధికారి పురాణం భద్ర లింగం, సిద్దు, అక్కమహాదేవి సేవా సమాజం నాగోల్ అన్నపూర్ణ, పల్లె వీరమని బద్రి రేణుక, జంగమ సమాజ విభూతి నాగభూషణం, ఆకారం నాగభూషణం, ఎల్. శంకర్, ఎల్ఐసి సంగప్ప, కట్టెల వీరేశం, కోటేడి వీరేందర్, కర్మంఘాట్ పంచాంక్షారీ, ఆర్వి ఎల్.ఎల్.బి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కడ్తాల్ అనిల్ కుమార్, సంతోష్ అడ్వకేట్, శివకుమార్, రాజలింగం స్వామి మలక్పేట్ సమాజం అధ్యక్షులు దుగ్గు జగదీశ్వర్, శక్తి విజయ్ కుమార్, రమేష్, మరాఠీ శివకుమార్, కూకట్పల్లి సమాజం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు కాప్రా సమాజం శ్రీ రామంతపూర్ సమాజం వారు మీర్పేట్ సమాజం ముషీరాబాద్ సమాజం జగద్గిరిగుట్ట సమాజం కర్మాన్ఘాట్ సమాజం నాగోల్ సమాజం వారు తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ సమాజాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగినది. విశ్వ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు ప్రకాష్, దీపక్, కడియాల ఆనంద్, బెత్తాల శ్రీనివాస్, చింతల మల్లేశం, మలక్పేట్ శంకరన్న, పసారం బస్వదేవాన్ ఈ కార్యక్రమంలో విశ్వ లింగయ్య ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి అశ్కుల నవీన్ మాట్లాడుతూ మా ఆహ్వానాన్ని మన్నించి డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విచ్చేసిన మమ్ములను ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రగతి శీల సేవ సమాజం అల్విన్ కాలనీ నూతన కార్యవర్గం సంకటాలా సోమేశ్వర్, విజయ్ లింగం, జగదీశ్వర్, చింది బద్రీనాథ్ కి సన్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు.





# గణతంత్ర దినోత్సవం సందర్భంగా సరిగమప అకాడమీలో సాంస్కృతిక వేడుకలు







Manam Foundation
APPROVED BY NITI AAYOG GOVERNMENT OF INDIA
AN ISO 9001-2015 CERTIFIED ORGANIZATION
PRESENTS
ON THE OCCASION OF 2026 77th REPUBLIC DAY CELEBRATION
"Swarnim Bharat - Virasat aur Vikas"
( Golden India Heritage & Development )
NATYA MAYURI
NATIONAL AWARD - 2026
THIS CERTIFICATE IS PROUDLY PRESENTED TO
Y.Medhansh Reddy
Freedom in the mind, Strength in the words, Pureness in our blood, Pride in our souls, Zeal in our hearts, Let's salute our India on Republic Day. Happy Republic Day 2026.
"Let this Republic Day inspire us to work for a country where everyone thrives."
"Don't be one of the herd. Try to be one of a hundred."
" Our lives are based on the words we speak."
Recognition of the excellent and inspirational achievements with special skills. Its our honour to falicitate On the occasion of 2025 Year ending celebration With best regards We present the
NATYA MAYURI NATIONAL AWARD - 2026
Appreciation of your progress and expertise in your field.
Hoping to reach a higher level in the future.
SA RE GA MUSICAL STUDIO, SME GRAND VASAVI SRIMUKHI COMPLEX Himayath Nagar, Hyderabad
Date : SUNDAY 25-01-2026, Time 9am to 1pm
K.CHAKRAVARTHI
ADVOCATE
Founder & National Chairman
Manam Foundation
Proddatur - 516360, YSR Kadapa District, Andhrapradesh, INDIA.
CERTIFIED ISO 9001:2015 CERTIFIED

హిమాయత్ నగర్, 27, జనవరి (నగర నిజం) :మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్ నగర్ లోని సరిగమప అకాడమీలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను మనం ఫౌండేషన్ ఫౌండర్ చక్రవర్తి అడ్వకెట్ పర్యవేక్షించారు.ఓం డాన్స్ స్టూడియో ఫౌండర్ పల్లవి భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో మాస్టర్ శంకర్ నేతృత్వంలో డాన్స్ స్టూడియో విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ప్రేక్షకులను ఆకట్టుకునేలా ప్రదర్శించిన నృత్యాలతో వేడుకలకు ప్రత్యేక శోభ చేకూరింది.ఈ కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన వై మేధానష్ రెడ్డి, అక్షర, ప్రవస్తి, మహాన్య, శ్రీనిధి, మోక్షిత్, విహాన్ రామ్, సృష్టిక, కైరా, రిధి, రియానిష్, రికీ, రియాన్ డాన్స్ విద్యార్థులకు నాట్య మయూరి జాతీయ అవార్డులు అందజేశారు. సాంస్కృతిక కళలకు ప్రోత్సాహం అందించే ఇలాంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తిని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.





# తెలంగాణ క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి నూతన రాష్ట్ర కమిటీ నియామకం



హైదరాబాద్, 26, జనవరి (నగర నిజం) :తెలంగాణ క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నూతన రాష్ట్ర కమిటీ సభ్యుల నియామకం పూర్తయ్యింది. ఈ ప్రక్రియలో జీ నర్సింగ్ రావును రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జీ నర్సింగ్ రావు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలంతా శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు. ప్రభువు దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. సమితి నుంచి తనకు లభించిన ఈ గుర్తింపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా నియమితులైన రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ విధంగా ఉన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుధీర్ ఎస్ ఎలైజ, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆనంద్, రాష్ట్ర ఖజానాదారుగా కె. అరుణ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆర్.జె. మహేష్, రాష్ట్ర యువజన విభాగ బాధ్యతదారుగా మేడి సాయి కుమార్, రాష్ట్ర రెండవ ఉపాధ్యక్షుడిగా రాజు, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శిగా వివేక్, రాష్ట్ర పరిపాలనా విభాగ బాధ్యతదారుగా మోసెస్, రెండవ రాష్ట్ర ఖజానాదారుగా థామస్ నియమితులయ్యారు.సమితి లక్ష్యాల సాధనకు నూతన కమిటీ సమిష్టిగా కృషి చేస్తుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ







ఇంద్రా నగర్ ఎక్స్ రోడ్ నార్త్ లాలగూడ, అడ్డగుట్ట డివిజన్, సికింద్రాబాద్ నియోజకవర్గం, 26, జనవరి (నగర నిజం) :ఇంద్రా నగర్ ఎక్స్ రోడ్ నార్త్ లాలగూడ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాణి ప్రసన్న లక్ష్మి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్య విలువలు, రాజ్యాంగ ప్రాముఖ్యతపై ఆమె ప్రసంగిస్తూ ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించారు.ఈ వేడుకల్లో లింగాణి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, పొన్నాల రాజు, అమర్ బన్సోడే, తల్వార్ మహేందర్, ప్రవీణ్, ఆరిఫ్, శివ, శారద, కనకమ్మ, సంధ్య, వరలక్ష్మి, నర్సమ్మ, సంగుంధ, లక్ష్మి, జయ పాల్గొన్నారు. కాలనీ పెద్దలు, బస్తీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థుల దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలాపనతో పరిసర ప్రాంతం ఉత్సాహంతో మార్మోగింది. గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఐక్యతతో జరుపుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు.

నగరనిజం
27 మంగళవారం,జనవరి,2026

# శేషపహాడ్ కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




శేషపహాడ్, 26, జనవరి (నగర నిజం) :నార్త్ లాలాగూడ పరిధిలోని శేషపహాడ్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోనె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి భావాలను చాటుకున్నారు.ఈ వేడుకల్లో గోనె రాజయ్య, పరమ్ జ్యోతి, వి. పోచయ్య, బండ యాదగిరి, ఆర్. శ్రీనివాస్, యాదగిరి, బిందు, అక్షయ, నదీమ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ పెద్దలు పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనం గురించి వివరించారు.కాలనీ పిల్లలు దేశభక్తి గీతాలు ఆలపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కొందరు చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలపై ప్రసంగాలు చేసి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మొత్తం కాలనీలో పండుగ వాతావరణాన్ని తీసుకురావడంతో పాటు, చిన్నారుల్లో దేశభక్తి భావాలను మరింత బలపరిచిందని స్థానికులు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ




- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశభక్తి ఉట్టిపడిన చిన్నారుల నృత్యాలు
- చిన్న చేతుల్లో త్రివర్ణం... చిన్న అడుగుల్లో భారత భావం!
- లక్ష్మీ సరస్వతీ విద్యాలయంలో గణతంత్ర వేడుకల్లో హృదయాలను కదిలించిన చిన్నారుల నృత్యాలు
- ఈ రోజు చిన్నారుల అడుగుల్లో మన రేపటి భారతం నడిచింది.
- చిన్న వయసులోనే పెద్ద సందేశం చెప్పిన నృత్యాలు ఇదే నిజమైన విద్య.
- “చదువు పుస్తకాల్లో ఉంటే, విలువలు నృత్యాల్లో కనిపించాయి.
- “కులమతాలకతీతంగా జీవించాలి అనే పాఠాన్ని చిన్నారులు వేదికపై నేర్పారు.
- “ఈ డ్యాన్సులు కళ్లకు కాదు... హృదయాలకు పండుగ.
- జెండా వందనం నుంచి జాతీయ భావం వరకూ చిన్న వయసులోనే మనమంతా ఒక్కటే” అని చెప్పిన ముత్యాలాంటిలి అడుగులు

వలిగొండ,నర్సాపురం, 26, జనవరి (నగర నిజం) :గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపురంలోని లక్ష్మీ సరస్వతీ విద్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించిన వేడుకలు అందరి దృష్టిని ఆకర్షించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ముందుగా జాతీయ పతాక వందనం జరిగింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి.చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అతి చిన్న వయసులోనే జాతీయ భావన, మానవీయ విలువలు, సామరస్య జీవనం వంటి అంశాలను నృత్య రూపంలో చూపించడం విశేషంగా నిలిచింది. ఆ చిన్న అడుగుల్లో భారతదేశం దర్శనమిచ్చినట్టు అనిపించగా, వారి చిరునవ్వుల్లో దేశ భవిష్యత్తు ప్రతిబింబించినట్టు కనిపించింది.హిందువులు ఎలా ఉండాలి, మన జీవన విధానం ఎలా ఉండాలి, కుల మత భేదాలు లేకుండా అందరూ ఒకటే అనే భావనను చిన్నారులు తమ నృత్యాల ద్వారా ముత్యాల్లా పేర్చారు. ఈ నృత్యాలు కేవలం ప్రదర్శనలుగా కాకుండా సమాజానికి మార్గదర్శకమైన జీవన పాఠాలుగా నిలిచాయి.పిల్లల ప్రదర్శనలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యారు. తమ పిల్లలను ఉత్సాహపరిచిన తీరుతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో నిండిపోయింది. చిన్నారుల నృత్యాలను చూస్తూ తల్లిదండ్రుల కళ్లలో ఆనందం, గర్వం, భావోద్వేగం స్పష్టంగా కనిపించింది. కొన్ని నృత్యాలు హృదయాలను కదిలించినట్టుగా అనిపించాయి.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు మానసిక ప్రశాంతత, సాంస్కృతిక విలువలు అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటేనే పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి భావనను బలపరుస్తాయని అభిప్రాయపడ్డారు.మొత్తంగా లక్ష్మీ సరస్వతీ విద్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు చిన్నారుల నృత్యాల ద్వారా దేశభక్తి సందేశాన్ని చాటుతూ ఆదర్శంగా నిలిచాయి.



# 77వ గణతంత్ర దినోత్సవ ఘనంగా వేడుకలు

## సర్పంచ్ మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి



నగరనిజం,జనవరి ,26 ,నాగర్ కర్నూల్ జిల్లా ,కోడేరు మండలం: నాగులపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు,ఈ వేడుకల్లో గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, పంచాయతీ సెక్రెటరీ నరసింహ యాదవ్, పంచాయతీ కార్యాలయంలో బేడ బుడగ జంగం కమ్యూనిటీకి చెందిన దుద్దుకురి గోపాల్ గ్రూప్ 3 ఉద్యోగానికి ఎంపికయ్యారు ఈ సందర్భంగా శాలువా జప్పి ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలో మువ్వన్నెల జెండా ఎగురవేసి వందన సమర్పించారు, స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ హాజరై జెండావిష్కరణ గావించి,గణతంత్ర దినోత్సవ సందేశాన్ని పిల్లలకు వినిపించారు, రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు,అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉప సర్పంచ్ సంగటి సాయిలీల రామకృష్ణ, వార్డ్ మెంబర్లు దూపం అంజనేయులు, డీలర్ శివ, వీరపాగ శివకుమార్, చెలిమిండ్ల శీను, దుద్దుకురి నరేష్, వెంకట్ రాములు, రమేష్, విద్యార్థిని విద్యార్థులు ప్రజా ప్రతినిధులు చిన్న భీమయ్య, గొడుగు రాములు, దూపం శ్రీనివాసులు, సిరిగిరి కృష్ణ, గగనం రాజు, సిరిగిరి మాసయ్య, సాకలి శేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానం

## సర్పంచ్ మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి, 3వ వార్డు మెంబర్ దూపం అంజనేయులు



నగరనిజం,జనవరి ,26, నాగర్ కర్నూల్ జిల్లా, కోడేరు మండలం: నాగులపల్లి గ్రామపంచాయతీ బేడ బుడగ జంగం కమిటీ హాల్ లో నాగులపల్లి గ్రామపంచాయతీ 3వ వార్డు మెంబర్ దూపం అంజనేయులు ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సంకటి సాయిలీల, వార్డు మెంబర్లకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. బేడ బుడగ జంగం కమ్యూనిటీకి చెందిన దుద్దుకురి గోపాల్ గ్రూప్ 3 ఉద్యోగానికి ఎంపికయ్యారు ఈ సందర్భంగా శాలువా జప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగన్మోహన్ రెడ్డి, ఆవనమూర్తి చారి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగలపల్లి గ్రామ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధే మ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్న భీమయ్య, మిద్దెల కృష్ణ, డీలర్ శివుడు, రామకృష్ణ, రవి, దుద్దుకురి ఈశ్వరయ్య, దూపం శ్రీనివాసులు, సిరిగిరి కృష్ణ, సిరిగిరి మాసయ్య, చాపల మంతయ్య, మోతే రామస్వామి, గగన మహేష్, దుదుకురి నరేష్, గగనం రాజు, చెలిమండ్ల శీను, దూపం మంజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు






హైదరాబాద్, 26, జనవరి (నగర నిజం) :77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా రాజ్యాంగ విలువల ప్రాముఖ్యత, దేశభక్తి భావనలపై ప్రసంగాలు నిర్వహించగా, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే సందేశాన్ని అందించారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం దేశాభివృద్ధికి ఐక్యత అవసరమని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా కొనసాగింది.

# హక్కులతో పాటు బాధ్యతలు ముఖ్యం

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు

**దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే: విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య**
**విజ్ఞాన్ యూనివర్సిటీలో వైభవంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**




దేశ్‌ముఖి ,26, జనవరి (నగర నిజం) :గణతంత్రం అంటే కేవలం హక్కులే కాదని, ప్రతి పౌరుడికి బాధ్యత కూడా ఉంటుందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. విజ్ఞాన్స్ కళాతోరణం ప్రాంగణంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. కార్యక్రమంలో ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ.. మన దేశంలో వివిధ భాషలు, రాష్ట్రాలు ఉన్నప్పటికీ దేశం విషయంలో మాత్రం అందరం ఒక్కటేనని అన్నారు. నగరం, గ్రామం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని సూచించారు. విజ్ఞాన్ పూర్వ విద్యార్థులు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందుతున్నారని గుర్తు చేస్తూ, విద్యార్థులు కూడా అదే బాటలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులుగా వర్సిటీ కల్పించే ఉన్నత అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమను తాము నిరూపించుకోలని పేర్కొన్నారు. పట్టుదల ఉంటే ఎవరైనా గొప్ప స్థాయికి చేరుకోవచ్చని స్పష్టం చేశారు.అనంతరం విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్ డాక్టర్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ.. 1930లో జరిగిన పూర్ణ స్వరాజ్య ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధులందరికీ ఘన నివాళులు అర్పించారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదిగిందని, ఇది ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారు అంకితభావంతో చదివి దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కులం, మతం, భాష, ప్రాంతాల పేరుతో దేశాన్ని విభజించే శక్తులకు లోనుకాకూడదని, భిన్నత్వంలో ఏకత్వమే మన బలమని స్పష్టం చేశారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విస్తరించిన ఈ సువిశాల దేశాన్ని ఒక శక్తివంతమైన దేశంగా మార్చాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.దేశభక్తి భావనతో ఉప్పొంగిన వర్సిటీ ప్రాంగణంగణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వర్సిటీ ప్రాంగణం దేశభక్తి భావనతో ఉప్పొంగిపోయింది. విజ్ఞాన్ కళాతోరణం నుంచి నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతీయ జెండాలు చేతబట్టి విద్యార్థులు నినాదాలతో ముందుకు సాగగా, అనంతరం జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలాపన ఘనంగా జరిగాయి. విద్యార్థులు నిర్వహించిన గౌరవ వందనం (మార్చ్ పాస్ట్) క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచింది. దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటిక జాతీయ సమైక్యతను చాటిచెప్పాయి. ఎన్‌సీసీ విద్యార్థుల డ్రిల్ ఆకట్టుకోగా, వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాణసంచా వేడుకలు ఉత్సవానికి మరింత శోభను చేకూర్చగా, చివరిగా మిఠాయిల పంపిణీతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. వేడుకల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు, వర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ఘనంగా నిర్వహించిన శ్లోకా పాఠశాల






హయత్ నగర్, 26, జనవరి (నగర నిజం) :హయత్ నగర్ పరిధిలోని శ్లోకా పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బిట్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ బిట్ల.శైలజా రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.సరోజ పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తిని చాటే నృత్యాలు, పాటలు, ప్రసంగాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలను గుర్తు చేసే ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి.ఈ సందర్భంగా చైర్మన్ బిట్ల. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందన్నారు. రాజ్యాంగ విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తనతో విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.డైరెక్టర్ బిట్ల శైలజా రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు దేశభక్తి భావన కూడా అవసరమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఎన్ సరోజ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా దేశభక్తి నినాదాలతో మార్మోగి వేడుకలు సాఫీగా ముగిశాయి.







# నాగోల్ ఇన్స్పెక్టర్‌కు గణతంత్ర దినోత్సవ ప్రశంసా పత్రం



నాగోల్, 26, జనవరి (నగర నిజం) :గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీకి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది.ప్రజా భద్రత పరిరక్షణ, చట్టసువ్యవస్థల అమలు, నేర నియంత్రణలో చూపిన చురుకుదనం కారణంగా ఈ గౌరవం లభించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే విధులను మరింత సమర్థంగా నిర్వహించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## నాగోల్ డివిజన్ వ్యాప్తంగా జాతీయ పతాక ఆవిష్కరణ





నాగోల్, 26, జనవరి (నగర నిజం) :నాగోల్ డివిజన్ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. వివిధ కాలనీలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలకు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.జెండా ఎగరేసిన ప్రతి క్షణం ప్రజల హృదయాల్లో దేశభక్తి మరింత ఉరకలేసింది. దేశభక్తి నినాదాలతో కాలనీలు మార్మోగాయి.ఈ సందర్భంగా నాగోల్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం, నాగోల్ చెరువు, బండ్లగూడ ప్రభుత్వ పాఠశాల, నాగోల్ గ్రామం, వెంకటరమణ కాలనీ, జనప్రియ కాలనీ, రాక్ టౌన్ కాలనీ, సహదేవ్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజల ఉత్సాహం

స్పష్టంగా కనిపించిందని, స్వేచ్ఛా విలువలు, ఐక్యత ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ యువతలో దేశభక్తి భావన మరింత బలపడాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మువ్వన్నెల జెండా నీడన దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, డివిజన్ అధ్యక్షుడు పంగ శ్రీకాంత్, భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు వినోద్ యాదవ్, పార్టీ నాయకులు పద్మ రెడ్డి, వస్పరి మల్లేష్, సిద్ధల ఐలయ్య, పాల్వాయి సంజీవరెడ్డి, దప్పు రాజు, రావుల శ్రీనివాస్, పంగ శ్యామ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, విజయ్ శంకర్, రాము గౌడ్, సంతోష్, శివ కుమార్, గోపాల్ శర్మ, మునిందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## కొత్తపేట మోహన్‌నగర్‌లో ఘనంగా నిర్వహణ





కొత్తపేట ,మోహన్ నగర్, 26, జనవరి (నగర నిజం) :77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మోహన్ నగర్ లోని ఎంపీపీ పాఠశాల ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ ఎన్ పవన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సందేశం అందించారు. రాజ్యాంగ విలువలు ప్రతి పౌరుడు ఆచరించాలని ఆయన సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఆంజనేయులు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సంక్షేమ సంఘం అధ్యక్షులు గజేంద్ర సింగ్, బరోడా బ్యాంక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శైలేంద్ర, న్యాయవాది రాము, మేకల సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు యశ్పాల్ గౌడ్ ఈ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు.శృంగేరి కాలనీ మాజీ అధ్యక్షులు కన్నయ్య, ఎస్ఎంసి మాజీ అధ్యక్షులు సుక్కయ్య, న్యాయవాది అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు సునీత, అరుణ జ్యోతి, సంధ్య, అంజనా దేవి, శైలజ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడంతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




హయత్ నగర్, 26, జనవరి (నగర నిజం) :హయత్ నగర్ కోర్టు ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి భావాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో న్యాయమూర్తులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసే మహాగ్రంథమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, హక్కులు కర్తవ్యాలను సమానంగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయం అందరికీ సమానంగా అందేలా కృషి చేయడం తమ బాధ్యతగా పేర్కొన్నారు. దేశ స్వేచ్ఛ కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకొని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా ముగిసింది.

# భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




హయత్‌నగర్,సామనగర్, 26, జనవరి (నగర నిజం) : సామనగర్ లోని భాష్యం బ్లూమ్స్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాల చైర్మన్ భాష్యం రామకృష్ణ, ముఖ్య కార్యనిర్వాహక అధికారి చైతన్య డి అర్చన, ప్రిన్సిపాల్ శిరీష హాజరయ్యారు. కార్యక్రమ ప్రారంభంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాలు, రాజ్యాంగ ప్రాముఖ్యతపై విద్యార్థులు చేసిన ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, బాధ్యత భావన అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ శిరీష




మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం దేశ పౌరుల హక్కులు, కర్తవ్యాలను గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని చెప్పారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించడమే లక్ష్యంగా పాఠశాల విద్యా విధానం కొనసాగుతోందని వివరించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# హయత్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




హయత్ నగర్, 26, జనవరి (నగర నిజం) :హయత్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం ముఖ్య కార్యదర్శి, నిర్వహణాధికారి డి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం క్రమబద్ధంగా సాగింది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా సంఘం ప్రధాన కార్యనిర్వాహక అధికారి డి మల్లికార్జున్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, బాధ్యతలు కల్పించిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు రుణాలు, ఇతర సహాయ సేవలు సమర్థంగా అందించేందుకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సహకార వ్యవస్థను బలోపేతం చేయాలంటే సభ్యుల భాగస్వామ్యం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఎంఈఓ శ్రీనివాసులు, డీఈ ఇంద్రసేనారెడ్డి, రైతులు, సంఘం సిబ్బంది, స్థానికులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో కార్యక్రమం ఉత్సవ వాతావరణంలో ముగిసింది.

# మారుతి నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేశభక్తి ఉట్టిపడిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్ద అంబర్‌పేట్ ,పసుమాముల, 26, జనవరి (నగర నిజం) :పెద్ద అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని పసుమాముల మారుతి నగర్ లో మారుతి నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించగా పరిసర ప్రాంతం దేశభక్తి భావాలతో మార్మోగింది. ఈ వేడుకల్లో సంఘం అధ్యక్షులు కే.చలమయ్య,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఘనపు రెడ్డి రామిరెడ్డి, వెంకటేశు, రామినేని పవన్, ఉషాయ్య,వెంకటస్వామి,శివ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు. చిన్నారులు దేశభక్తి నినాదాలు చేయగా పెద్దలు రాజ్యాంగ విలువలపై చర్చించారు. అనంతరం అధ్యక్షులు కే.చలమయ్య మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుని గౌరవాన్ని గుర్తు చేసే పర్వదినమని తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐక్యత, సమానత్వం, న్యాయం వంటి విలువలను జీవితంలో అమలు చేసినప్పుడే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వేడుకల ముగింపులో మిఠాయిలు పంపిణీ చేయగా, పాల్గొన్న వారంతా దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా వేడుకలను కొనసాగించారు. ఈ కార్యక్రమం స్థానికుల్లో దేశంపై ప్రేమను మరింత పెంచిందని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్‌లో 77వ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హయత్ నగర్,సామ నగర్ చౌరస్తా, 26, జనవరి (నగర నిజం) :
హయత్ నగర్ సామ నగర్ చౌరస్తాలోని శ్రీ జ్ఞాన సరస్వతి విద్యా మందిర్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, అబ్దుల్లాపూర్ మెట్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రిన్సిపాల్ స్వాతి, ఉపాధ్యాయులు ప్రియాంక, సునీత, స్వాతి తదితరులు పాల్గొని వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల ప్రారంభంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాల ద్వారా గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. రాజ్యాంగ విలువలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించే కార్యక్రమాలు ప్రత్యేక



ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించడంలో విద్యా సంస్థల పాత్ర కీలకమని తెలిపారు. ప్రిన్సిపాల్ స్వాతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థుల్లో దేశంపై గౌరవం పెంచడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.




NN
TV
TELANGANA
నగర నిజం